RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 52 పేజీలు: 08 గురువారం 07 ఆగస్ట్ 2025

# మా డిమాండ్‌ను ఆమోదిస్తారా?

## మిమ్మల్ని గద్దె దించాలా?



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే గుజరాత్ వారికి కడుపుమంట ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ ధర్నాలో సీఎం మాట్లాడారు. గల్లీలో ఉండలేక దిల్లీలోనే తేల్చుకుందామని 'చలో దిల్లీ' చేపట్టామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా సాధిస్తామన్నారు. దిల్లీలో ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండియా కూటమి పార్టీలు మద్దతు ఇచ్చాయన్నారు."బీసీ రిజర్వేషన్ల కోసం 4 కోట్ల మంది ముక్త కంఠంతో విజ్ఞప్తి చేశారు. జంతర్ మంతర్ వేదికగా మోదీ, ఎన్డీయేకు సవాల్ విసురుతున్నా. మా డిమాండ్‌ను ఆమోదిస్తారా?మిమ్మల్ని గద్దె దించాలా? మా ఆలోచనలు, బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? మోదీ మన బద్ధశత్రువు.. బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన ఆయనకు లేదు.

# ఢిల్లీ లో ఉట్టి ఉట్టి ధర్నాలు



ప్రజా గొంతుక డెస్క్ సామాజిక తెలంగాణ అంటే ఢిల్లీకి వెళ్లి ఉట్టి , ఉట్టి ధర్నాలు చేయడం కాదని రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు.తాము సామాజిక తెలంగాణ కోసం పోరాడుతున్నట్లు ప్రకటించారు. జయశంకర్ మార్గంలో నడుస్తామని కవిత తెలిపారు. కేసీఆర్ చెప్పినట్లు.. జయశంకర్ ఆలోచనా విధానంతో తెలంగాణ జాగృతి ముందుకువెళ్తోందని వెల్లడించారు. జై తెలంగాణ అనని రేవంత్ రెడ్డి సామాజిక తెలంగాణ ఎలా తెస్తారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు.

# మహిళలకు ఫ్రీబస్సు, కొత్త రేషన్ కార్డులు..

ప్రజా గొంతుక డెస్క్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకంపై చర్చించి, దీనికి అధికారికంగా పేరు ఖరారు చేసి ప్రకటన చేసే అవకాశం ఉంది. స్త్రీశక్తి అనే పేరును దాదాపుగా ఖరారు చేసినట్లుగా టాక్ నడుస్తోంది. ఈ పథకం ఆగస్టు 15 నుంచి అమలు చేసేందుకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ఇక కొత్త రేషన్ కార్డుల జారీకి కేబినెట్ ఆమోదం తెలపనుంది.





# డిజిటల్ మీడియా ను అవమానించకూడదు

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర సంపద లూటీ విషయంలో కానీ కాంట్రాక్టర్ల విషయంలో కానీ భూముల విషయంలో కానీ ఇసుక మాఫీయా విషయంలో కానీ ఏ విషయంలోనైనా సరే తెలంగాణ ప్రాంతానికి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేసే పనులు ఎవరు చేసినా బహిరంగంగా మాట్లాడతా' అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. 'సోషల్ మీడియా విషయంలో ఓడ దాటే వరకు ఓడ మల్లన్న.. ఓడ దాటిన తర్వాత బోడ మల్లన్న అన్నట్లు ఉంది. పాలకులు ఎవరైనా సరే డిజిటల్ మీడియా సోదరులను అవమానించకూడదు అది పాలసీ కాదు అని చెప్పా' అని రేవంత్ రెడ్డి తీరును కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తప్పుబట్టారు.'నాకు మంత్రి పదవి ఇస్తా అని ఏఐసీసీ చెప్పింది. దానికి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి ఏం సంబంధం' అని సొంత అన్నను రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు.

# 'ఈ పోరాటం తెలంగాణ కోసం కాదు

ప్రజా గొంతుక డెస్క్ ఎక్స్(ట్విట్టర్) వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన మద్దతు తెలిపారు. తెలంగాణ బీసీ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపితే అదొక గొప్ప ముందడుగు అవుతుందని రాహుల్ పేర్కొన్నారు. "కాంగ్రెస్ మహాధర్నాకు రాష్ట్రపతి నుంచి స్పందన వస్తుందని భావిస్తున్నా. ఈ పోరాటం కేవలం తెలంగాణ కోసం కాదు. అణగారిన వర్గాలందరి కోసం. ఈ ధర్నాకు హాజరైన ఇండి కూటమి నేతలందరికీ ధన్యవాదాలు



# బీసీల కోటా డ్రామా..

ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం కోటా కోసం ఢిల్లీలో నిర్వహించిన ధర్నా అట్టర్ ఫ్లాప్ అయిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు.రేవంత్ రెడ్డి ఢిల్లీలో నిర్వహించిన ఈ ధర్నాకు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ హాజరు కాలేదని, ఆయనకు బీసీల కంటే బిహార్ ముఖ్యమని పరోక్షంగా వ్యాఖ్యానించారు. అలాగే, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఈ కార్యక్రమానికి రాకపోవడం గమనార్హం అని ఆయన పేర్కొన్నారు. ఈ ధర్నా కేవలం రాజకీయ నాటకమని, బీసీల సమస్యల పట్ల కాంగ్రెస్ పార్టీకి నిజమైన చిత్తశుద్ధి లేదని హరీశ్‌రావు ఆరోపించారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఎంపీడీవో కార్యాలయంలో

## జయశంకర్ సార్. జయంతి వేడుకలు

వలిగొండ ఆగస్టు 6 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల కేంద్రంలో ని ఎంపీడీవో



కార్యాలయంలో ఆచార్య ప్రొఫెసర్ తెలంగాణ సిద్ధాంతకర్త.జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఎంపీ ఓ. కే దేరేశ్వర్. కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎల్లాపూర్ గ్రామంలో

## స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

ప్రజాగొంతుక (పాపన్నపేట ఆగస్టు 5 )



ఎల్లాపూర్ గ్రామంలోస్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా బుదవారం రోజు ఎల్లాపూర్ గ్రామపంచాయతీలో ఇంటింటికి తిరిగి నిలువ ఉన్న నీటిని పారబోయించడం జరిగింది, మరియు కాచి చల్లార్చిన నీటినే తాగవలెనని ప్రజలకు తెలియపరచడం జరిగింది. నీరు నిలువ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయడం జరిగినది . ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్, ఏఎన్ఎం ప్రసన్నాంజలి, అంగన్వాడీ టీచర్ శాంత, వాటర్ మెన్ పాల్గొనడం జరిగింది.

# మిర్యాలగూడ హౌసింగ్ బోర్డ్ నేతాజీ హై స్కూల్ లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



నల్లగొండ జిల్లా ప్రతినిధిబీ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:06 నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో హౌసింగ్ బోర్డ్ లో నేతాజీ హై స్కూల్ లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్, జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్ మరియు, బీసీ సంఘం నాయకులు సత్య ప్రకాష్ నాయుడు పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ ఆశయాలు సాధించాలని విద్యార్థులను కోరారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భీమ్లా నాయక్ ,నూరి ,అలివేలు ,సునీత, కళ్యాణి, జబీన్ ,విశాల, సత్యం, సైదమ్మ విద్యార్థులు పాల్గొన్నారు

# వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 06 ఆగస్టు 2025.

అన్న అంటే నేనున్నా అని పలికే మనిషి మా పెద్దన్న.. ఎవరికైనా కష్టం వస్తే నేనున్నానని ధైర్యంగా నిలబడే వ్యక్తి మా పెద్దన్న. ఏ కార్యకర్తకైన సమస్య ఉన్న ముందు ఉండి నడిపించే వ్యక్తి మా పెద్దన్న.. మన కష్టాల్లో సుఖంలో బాధలో ఉన్న మన కన్నీరు తుడిచే మన అభిమాన నాయకుడు మన పెద్దన్న.. మన నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి




బాటలో ఒక విజన్ గా అభివృద్ధి చేసి ప్రజల ముందు చూపించిన ఘనత మన పెద్దన్న.. పల్లె పల్లెలో గ్రామ గ్రామాల్లో అభివృద్ధి చేసి చూపిచ్చిన ఘనత మన పెద్దనదే.. పెద్దన్న ఒక సమస్య వచ్చింది అంటే ఆ సమస్యకు ఏ విధంగా చేయాలో ఆ విధంగా చేసి ప్రజలకు న్యాయం చేస్తారు అతనే మన పెద్దన్న.. నర్సంపేట నియోజకవర్గ ప్రజలకి అనునిత్యం ప్రజల ముందు ఉండి నిరంతరం సేవకుడై ఉన్న అతనే మన పెద్దన్న... పెద్ది సుదర్శన్ రెడ్డి అంటే ఆది పేరు కాదు ఒక అభివృద్ధి బ్రాండ్... ఈ రోజు పుట్టినరోజు కాదు.ఒక పండుగ చేసుకోవాలి. నిజమైన నాయకుడు అతనే మన నర్సంపేట ప్రియతమా నాయకుడు పేదల పెన్నిధి,ఉద్యమ నేత,అభివృద్ధి ప్రదాత, నా అభిమాన నాయకుడు గౌరవ మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి అన్న గారికి నా హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు.. మీ అభిమానిబోడ మురళి నాయక్ బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ చెన్నారావుపేట మండలం...

# కొండూరు పడమటి తండా రోడ్డు అద్వానం.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలేమల్లయ్య మర్రిగూడ): మర్రిగూడెం మండలంలోని కొండూరు గ్రామపంచాయతీకి చెందిన పడమటి తండకు వెళ్లాలంటే, ఇటీవల కురిసిన వర్షానికి కొట్టుకుపోయిన మట్టి రోడ్డు గుంతలు పడి కొండూరు గ్రామపంచాయతీకి చెందిన పనిమటి తండా గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆ తండాకు వెళ్లాలన్న బస్సు సౌకర్యం లేదు. పాదాచార్యులు వాహనాదారులు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని వెళ్ళవలసి వస్తుందని కొండూరు గ్రామపంచాయతీకి చెందిన పడమటితండావాసులు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి తెలిపారు.

# మర్రిగూడ మండల కేంద్రంలో జయశంకర్ జయంతి.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండల పరిషత్



కార్యాలయంలో పలు కార్యక్రమాలు తెలంగాణ సిద్ధాంతకర్తప్రొఫెసర్ జయశంకర్ గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ మర్రిగూడ మండల ఎంపీడీవో మున్నయ్య, యాకూబ్, సీనియర్ అసిస్టెంట్ పార్వతి జూనియర్ అసిస్టెంట్ శ్రీదేవి తదితర ప్రజా ప్రతినిధి నాయకులు పాల్గొన్నారు.



# ఆచార్య జయశంకర్ గారి జయంతి వేడుకలు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 06 ఆగస్టు 2025.చెన్నారావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న ఆధ్వర్యంలో, ఘనంగా జరిగిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ గారి జయంతి వేడుకలు.స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయులు, తెలంగాణ స్ఫూర్తి ప్రదాత, ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న .ఈ కార్యక్రమంలో:-మాజీ ఎంపీపీ,సొసైటీ చైర్మన్,మండల ఉపాధ్యక్షులు,మండల అధికార ప్రతినిది,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు,సొసైటీ డైరెక్టర్లు,మండల ప్రధాన కార్యదర్శిలు, మండల ప్రచార కార్యదర్శిలు,కార్యదర్శులు,మండల యూత్ ప్రెసిడెంట్, మండల మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపిటీసీలు,గ్రామా పార్టీ అధ్యక్షులు,మాజీ వార్డ్ మెంబర్లు, గ్రామ కమిటీ నాయకులు,మండల నాయకులు,ముఖ్య కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు. తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నే బోయిన రమేష్ పరామర్శ

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 06 ఆగస్టు 2025. బాధిత కుటుంబానికి బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ పరామర్శించారు.చెన్నారావుపేట మండలం ఈర్యా తండా లో, అనారోగ్యంతో మరణించిన భూక్య బావు సింగ్ పార్థీవ దేహానికి కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ పూలమాల వేసి, నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధు సుధన్ రెడ్డి ,కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్ ,కాంగ్రెస్ మండల కార్యదర్శి చెవ్వ వెంకన్న , నారాయణ రెడ్డి, జయేందర్ రెడ్డి, బొంత సారయ్య, గుగులోతు రవి, గుగులోతు నాని, రాంధన్, రాజు, శివ, హంస వీరాస్వామి, విజయ్, భద్రు, రాజు జంపయ్య, కోఠి, లింగ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.




### తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన

# గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ 91 వ జయంతి వేడుకలు ప్రజాగొంతుక(మెదక్ ప్రతినిధి ఆగస్టు 5)జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి, స్వరాష్ట్ర ఏర్పాటుకు అంకితం చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య జయశంకర్ అని , వారి సేవలు చిరస్మరణీయమని అదనపు కలెక్టర్ అన్నారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ 91 వ జయంతి పురస్కరించకుని వారి చిత్ర పటానికి కలెక్టర్ రాహుల్ రాజ్, పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ నే ఆశ, శ్వాసగా జీవించి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మలి దశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శనం గా నిలిచారన్నారు.ఆచార్య జయశంకర్ మన మధ్య లేనప్పటికీ.. అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వెల్లడించారు. ఆచార్యుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, ఏవో యునస్ ,బీసీ సంక్షేమ అధికారి జగదీష్ , సహాయ అధికారి, గంగా కిషన్ . ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, వసతి గృహ సంక్షేమ అధికారులు, బీసీ సంఘం నాయకులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# త్యాగాల స్ఫూర్తి కి దర్శనం స్థూపాలు

సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి.....నల్లగొండ జిల్లా ప్రతినిధి :షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:06 ప్రజా సమస్యల పట్ల ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి అమరుల త్యాగాల స్ఫూర్తికి నిదర్శనం ఎర్రని స్తూపాలు అని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. బుధవారం నిడమనూరులో సిపిఎం మాజీ మండల కమిటీ సభ్యులు, సీఐటీయూ జిల్లా నాయకులు గోగుల వెంకన్న 5వ వర్ధంతి సందర్భంగా స్తూపం ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మిక సంఘంలో పనిచేస్తూ క్రమంగా పార్టీ కార్యక్రమాలకు ప్రజా ఉద్యమాలకు ఆకర్షితులై సిపిఎం పార్టీతో అనుబంధం పెంచుకొని అనేక ప్రజా ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి మండల కమిటీ సభ్యులుగా పని చేశారని ఆయన లేని లోటు నిడమనూరు మండలం కార్మిక ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అన్నారు. కార్మికుల పట్ల, కార్మిక సమస్యల పట్ల, మంచి అవగాహన కలిగి కార్మికులకు రావాల్సిన హక్కుల సాధన కోసం నిరంతరం తపన పడేవాడని అతని ఆశయ సాధన కోసం, మండలంలో పార్టీ సభ్యులు కార్మిక సంఘాల నాయకులు ఐక్యంగా ప్రజా ఉద్యమాలు నిర్వహించి, పార్టీని కార్మిక సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, పెద్దవూర,తిరుమలగిరి సాగర్ మండల కార్యదర్శిలు దుబ్బా రామచంద్రయ్య, జటావత్ రవి నాయక్, సిపిఎం సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి, మలికంటి చంద్రశేఖర్, వింజమూరు శివ, తోటపల్లి బాల నారాయణ, ముత్యాల కేశవులు, కొండేటి సామంతు, సిఐటియు నాయకులు బొడ్డు లింగయ్య, గోలి లక్ష్మీనారాయణ, నక్క కోటయ్య, మీరావాలి, వింజమూరు పుల్లయ్య, మల్లయ్య, వెంకటమ్మ, బొజ్జ యేసు, వింజమూరి రామచంద్రయ్య, వెంకట రాములు, గోగుల సైదులు, కుంచెం శివ, సోర్పు నారాయణ, బోర్రయ్య, వెంకటమ్మ సైదమ్మ తదితరులు పాల్గొన్నారు



# ట్యాంక్ బండ్ పై గద్దర్ విగ్రహం పెట్టాలి

తుమ్మల ప్రపోల్ రామ్ రెడ్డి టి యు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హైదరాబాద్ ఆగస్టు 6 ప్రజా గొంతుక ప్రతినిధి ప్రజా యుద్ధనౌక గద్దర్ రెండవ వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిహెచ్ఎంసి నుండి ట్యాంక్ బండ్ వరకు.భారీ ర్యాలీ తీయడం జరిగింది ఈ సందర్భంగా టియు జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రపోల్ రామ్ రెడ్డి మాట్లాడుతూ ఏ ఆశయ సాధన కోసం గద్దర్ పనిచేశారో ఆయనను పేద ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్నారని కొనియాడారు ప్రభుత్వం గద్దర్ విగ్రహాన్ని ట్యాంకుబండు పై ఏర్పాటు చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మంచాల వెంకటస్వామి చంద్రన్న ప్రసాద్, ఎర్ర జాన్సన్. రంగారెడ్డి అంజలి సుజి లావణ్య సుచరిత తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# మినీ ట్యాంక్ బండ్ పనులు పూర్తయ్యేది ఎప్పుడో....!

సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డినల్లగొండ జిల్లా ప్రతినిధి: షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:06 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరులోని నల్లచవుట చెరువు పై గత ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులు పూర్తిగా నిలిచిపోయాయని, గత తొమ్మిది సంవత్సరాలుగా పనులు కొనసాగిస్తూ, నిడమనూరు ప్రజల ఆశలపై నీళ్లు చల్లుతున్నారని, మినీ ట్యాంక్ బండ్ ఎప్పుడు పూర్తి చేస్తారో ప్రజలకు చెప్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. బుధవారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో చెరువును సందర్శించి గతంలో గడిచిపోయిన పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో 2016 సంవత్సరంలో ఆరున్నర కోట్ల బడ్జెట్తో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి పూ నుకొని 9 సంవత్సరాలు పూర్తి అయినప్పటికి పూర్తి చేయలేకపోయిందని అన్నారు. గత ప్రభుత్వ ఆర్భాటంగా మినీ ట్యాంక్ బండ్లకు ఆదేశాలు జారీ చేసి, టెండర్లను పిలిచి తను ప్రారంభించినప్పటికీ ఏండ్లకేన్లు కాలయాపన చేస్తూ పనులను సాగించారని, సదర్ కాంట్రాక్టర్లకు బిల్లులు సకాలంలో చెల్లించకపోవడం కారణంగా పనులు మధ్యలోనే ఆపేశారని, చేసిన పనులు కూడా నాశరకంగా, అసంపూర్తిగా ఉన్నాయని వారన్నారు. రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాల్సిన మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులు ఏళ్ళు గడుస్తున్నా కూడా పూర్తి కాకపోవడంతో నిడమనూరు ప్రజలు నిరాశతో ఉన్నారని, వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని మిగిలిపోయిన పనులను తిరిగి తిరిగి ప్రారంభించి పూర్తి చేసి ప్రజల కలలు సహకారం చేయాలని అందుకు ప్రస్తుత ప్రభుత్వం రావాల్సిన నిధులను మంజూరు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరు కోటేష్, కత్తిలింగారెడ్డి,దుబ్బ రామచంద్రయ్య, జటావత్ రవి నాయక్, మలికంటి చంద్రశేఖర్, వింజమూరు శివ, తోటపల్లి బాల నారాయణ, ముత్యాల కేశవులు, వింజమూరు పుల్లయ్య కోదండ చరణ్ రాజ్, బొడ్డు లింగ య్య, బొచ్చ యేసు తదితరులు పాల్గొన్నారు




# తెలంగాణఉద్యమానికితన జీవితాన్ని అంకితంచేసినప్రొఫెసర్జయశంకర్

మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య. (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమాన్ని కి స్వరాష్ట్రం ఏర్పాటుకు అంకితం చేసిన మహా గొప్ప నాయకుడు ప్రొఫెసర్ఆచార్య జయశంకర్ వారి సేవలు చిరస్మరణీయమని మర్రిగూడ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య ఒక ప్రకటన తెలిపారు. మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ నే ఆశ, శ్వాసగా జీవించి ఉద్యమాని నడిపించిన ఘన చరిత్ర ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మలిదశ ఉద్యమంలో స్వరాష్ట్రసాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శనంగా నిలిచారు. జయశంకర్ మన మధ్యలో లేనప్పటికీ తెలంగాణ ప్రజల్లోఅందరి హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆచార్య ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# ఘనంగా ప్రొఫెసర్ జయ శంకర్ సార్ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక(మెదక్ ప్రతినిధి ఆగస్టు 5) బుధవారం రోజు ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు మెదక్ డియస్పి డి. ప్రసన్న కుమార్ ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా అధికారులు, డీపీవో సిబ్బంది చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మెదక్ డియస్పి డి. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు 1969 తెలంగాణ ఉద్యమం, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, నాన్ ముల్కీ ఉద్యమం, మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని దేశ వ్యాప్తంగా వేదికల ద్వారా తన ప్రసంగాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి తెలియజేశారు అని తెలిపారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డియస్పి శ్రీ రంగా నాయక్ మరియు ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి మరియు ఆర్ఐ లు రామకృష్ణమరియు శైలెందర్ మరియు డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ మధుసూదన్ గౌడ్ గ మరియు ఏవో మణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం లో ఘనంగా జయశంకర్. జయంతి



కామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్ తెలంగాణ సమాజం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప త్యాగశీలి ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడిన తెలంగాణ సమాజాన్ని చైతన్య పరిచేందుకు ఆచార్య జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ముఖ్యంగా ఉన్నత విద్యావంతుడైన ఆయన తెలంగాణ సమాజానికి జరుగుతున్న అన్యాయాలను చూసి చలించి అన్ని దశల తెలంగాణ ఉద్యమాలలో క్రియాశీలకంగా పాల్గొని తన రచనలు, ప్రసంగాల ద్వారా తెలంగాణ సమాజాన్ని తట్టి లేపి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు. కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ గా వేలాదిమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి మార్గదర్శక నిలిచారని ఆయన అడుగుజాడల్లో తెలంగాణ సమాజ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, కలెక్టరేట్ ఏవో, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, టీఎన్జీవో, టీజీవో నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ మహాధర్నా లో మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ ఆగస్టు 06 ( ప్రజా గొంతుక ) ఢిల్లీ జంతర్ మంతర్ లో వన్ వాయిస్... వన్ విజన్...యునైటెడ్ బీసీ అనే నినాదంతో జరిగే మహా ధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు.స్వాతంత్ర భారతదేశంలో బహుజన వర్గాలకు విద్య,ఉద్యోగం,రాజకీయం ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ ల నాయకత్వం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా బీసీ కుల,జన గణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచింది కావున కేంద్ర ప్రభుత్వం బీసీ లకు 42% రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ తో బుధవారం ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షులు, ఏఐసీసీ, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,కార్పొరేషన్ చైర్మన్ లు, బీసీ సంఘాల నాయకులు,ఇండియా కూటమి ఎంపీ లతో కలిసి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ మహాధర్నా కార్యక్రమానికి లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 06 ఆగస్టు 2025.చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ (కట్టయ్య పెల్లి) గ్రామానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకుడు సిద్ద జనార్దన్ -మౌనిక ల కుమార్తె లాస్య నూతన వస్త్ర అలంకరణ వేడుక, కుమారుడు వినీత్ పంచె కట్టు వేడుక కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లావుద్యా వెంకన్న, భూక్య సురేష్, బాధవత్ పెద్ద వీరు, బాధవత్ వీరు, ముత్యం భద్రయ్య, బాధవత్ బాలు నాయక్ ,మాలోత్ భీమా, ఆకుల అశోక్, భూక్య రవి, భూక్య అరవింద్, రాజేందర్, జిడ్డి బాబు ,తేజావత్ శివ, షేక్ కయూమ్, బాధవత్ కిషోర్, తూటి చిన్న శ్రీను, బొంత కుమార్, ఒంటరి అశోక్, బాధవత్ సురేష్, పడిదం రాజేష్ ,జిడ్డి ప్రవీణ్, బాణోత్ బాలు, లావుద్యా స్వామి ,బాధవత్ ప్రసాద్, పాలదుగుల రవి ,సుమన్ ,రాజు శివ తదితరులు పాల్గొన్నారు..

# నిస్వార్థ సేవకుడు అయోధ్య ఆయన మృతి పార్టీ కి తీరని లోటు

సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు...ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యవర్గ సభ్యులు బి అయోధ్య మణుగూరు నుండి హైదరాబాద్ వెళ్ళు క్రమంలో సూర్యాపేట వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావుఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ వారి మరణం పార్టీకి తీరని లోటు అని పినపాక నియోజకవర్గం లో పార్టీ నిర్మాణంలో ఒకరైన అయోధ్య మా మధ్య లేకపోవడం బాధాకరమని ఆయన విచారణ వ్యక్తం చేశారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు..

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనిధి కాలేజ్ నందు సైబర్ నేరాలపై మధిర టౌన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టౌన్ ఎస్సై కిషోర్ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. సోషల్ మీడియా వాట్సప్ ఫేస్బుక్ లో వచ్చే అనవసరమైన లింకులపై క్లిక్ చేయొద్దని అటువంటి లింకుల కు వచ్చినట్లు చాలా జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు. మరీ ముఖ్యంగా సోషల్ మీడియా లో అసవసరమైన ప్రకటనలతో సైబర్ నేరగాళ్లు లింకులు పంపి అనేక నేరాలకు పాల్పడుతున్నట్లు వీటిపై అవగాహన కలిగి ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ పోలీస్ సిబ్బందితో పాటు విద్యార్థులు కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఐ.టీ. ఐ లో వాక్ ఇన్ అడ్మిషన్స్.

ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్కామారెడ్డి 06 ఆగస్టు 2025.ఐ. టి. ఐ. / అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్, బిచ్కుంద, మరియు కామారెడ్డి జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఐ. టి. ఐ. / ఏ. టి. సి లలో వాక్ ఇన్ అడ్మిషన్ల ప్రారంభం. తేదీ: 06-08-2025 నుండి 28-08-2025 ప్రతిరోజూ ఉదయం 11:00 గం. ల నుండి మధ్యాహ్నం 01:00 వరకు మీ యొక్క ఒరిజినల్ పత్రాలతో ఆయా ఐ. టి. ఐ. / ఏ. టి. సి. కు హాజరు అయి సీటు పొందగలరు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉపాధి మరియు శిక్షణ శాఖా ఆధ్వర్యంలో బిచ్కుంద ఐ. టి. ఐ., / ఏ. టి. సి., తాడ్వాయి ఏ. టి. సి., ప్రభుత్వ ఐ. టి. ఐ., / ఏ. టి. సి. ఎల్లారెడ్డిలో మరియు కామారెడ్డి జిల్లా యందు గల ఇతర ప్రైవేటు ఐ. టి. ఐ., లలో వివిధ కోర్సులలో వాక్ ఇన్ అడ్మిషన్లు ప్రారంభించినట్లు జిల్లా కన్వీనర్ ప్రిన్సిపాల్ శ్రీ. జి ప్రమోద్ కుమార్ గారు తెలియచేయడం అయినది. 10 వ తరగతి ఉత్తీర్ణత కల్గిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు, స%ూ%ప్రదాయ ఐ. టి. ఐ. ట్రేడ్స్ తో పాటు, తాజా పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (%ూ.ు.జ%.,) లోని నైపుణ్యాధారిత కోర్సులలో అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయి. ఆసక్తి గల అభ్యర్థులు అవసరమైన డాక్యూమెంట్లతో (ఎస్. ఎస్. సి. సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ, స్టడీ సర్టిఫికెట్స్, ఆధార్, ఫోటోలు మరియు మరియు నాలుగు సెట్లు జిరాక్స్ కాపీలు తీసుకొని సంబంధిత ఐ. టి. ఐ. లకు నేరుగా హాజరు అయ్యి అడ్మిషన్ పొందవచ్చును.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 07 ఆగస్ట్ 2025

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లోకామారెడ్డి జిల్లా.మొదటిస్థానం.

## హౌసింగ్ కార్పొరేషన్ ఏం. డి. గౌస్. ప్రకాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్.



పత్రిక ప్రకటన కామారెడ్డి 6 ఆగస్టు 2025. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిలో రాష్ట్రస్థాయిలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మరియు జిల్లా అధికార యంత్రంగాన్ని అభినందించిన రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ సెక్రటరీ మరియు ఎండి వీపీ గౌతమ్. బుధవారం హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వీపీ గౌతం బిక్నూర్ మండలం బస్వాపూర్ గ్రామంను హౌసింగ్ అధికారులతో మరియు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో కలిసి జిల్లాలోని బిక్నూరు మండలకేంద్రంలో ఫిల్టర్ రూప్ టెక్నాలజీ ద్వారా నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను మరియు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను, దోమకొండ మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సందర్భంగా ఇసుక సరఫరా, బిల్లుల చెల్లింపు అంశాలపై లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉచితంగా ఇసుక సరఫరా అయ్యేలా చూడాలని, దశలవారీగా నిర్మాణం జరిగిన కొద్దీ బిల్లులు వెంటనే లబ్ధిదారులకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉన్నదని, ఇందిరమ్మ లబ్ధిదారులచే ఇండ్ల నిర్మాణం ప్రారంభించడం, ఇండ్ల నిర్మాణాలకు ఇసుక, మొరం మరియు ఇతర మెటీరియల్, బిల్లుల చెల్లింపులలో ఎక్కడ సమస్య రాకుండా క్లస్టర్ వారిగా అధికారులను నియమించి అధికారులతో సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలలో పర్యటిస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు మరియు ఇండ్ల నిర్మాణంలో పాలుపంచుకుంటున్న అన్ని స్థాయిల అధికారులకు అభినందనలు తెలిపారు. బిక్నూర్ మండల కేంద్రంలో ఫిల్టర్ రూప్ పద్ధతిలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ హౌసును చూడడం జరిగిందని, మామూలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కంటే ఈ పద్ధతిలో నిర్మించుకోవడం వలన నిర్మాణ వ్యయం తగ్గడమే కాకుండా ఇల్లు వేసవి కాలంలో చల్లగా మరియు శీతాకాలంలో వెచ్చగా ఉంటుందని లబ్ధిదారులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులను, మేస్త్రి లను తీసుకెళ్లి క్షేత్రస్థాయిలో చూపించాలన్నారు. ఇసుక అనేది ప్రభుత్వ ఆస్తి అని ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరు ఇసుక సరఫరా చేసిన అది చట్ట విరుద్ధం అని అలాంటి వారిపై నిగా పెట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే సమయంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇలాంటి సమస్య ఇసుక రాకుండా హౌసింగ్ అధికారులు తాసిల్దార్ మరియు ఎంపీడీవోలతో సమన్వయం చేసుకొని ఉచితంగా ఇసుక టోకెన్లు అందించాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మాత్రమే ఇసుక రవాణా కొరకు ట్రాక్టర్లకు, లేబర్స్ లబ్ధిదారులు చార్జీలు చెల్లించేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. తద్వారా ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎక్కువ వారం లబ్ధిదారుల పైన పడకుండా ఉంటుందని అన్నారు. అదేవిధంగా ఏర్పాటు చేసిన మండల స్థాయి ధరల నియంత్రణ కమిటీ కంకర, రాడ్లు, సిమెంటు, ఇటుకలు సరఫరా అయ్యేలా చూడాలని, మేస్త్రీలు అధిక మొత్తంలో నిర్మాణ చార్జీలు తీసుకోకుండా చూడాలని అన్నారు. హౌసింగ్ ఇంజనీర్లు ప్రతిరోజు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహాలను సందర్శించి లబ్ధిదారులకు సూచనలు, సలహాలు ఇస్తూ నాణ్యతగా ఇల్లు నిర్మాణం జరిగేలా చూడాలన్నారు. వారం వారం లబ్ధిదారులకు బిల్లును చెల్లించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మట్టి గట్టిగా ఉంటుందని అన్ని ప్రాంతాలలో నిర్మాణానికి పిల్లర్స్ అవసరం లేవని అన్నారు. ఫ్లింత్ భీమ్ మాత్రమే వేసుకోవాలి తప్ప కాలమ్స్ మరియు పిల్లర్స్ వేసుకోవాలని లబ్ధిదారులపై ఒత్తిడి తీసుకురావద్దని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా అనర్హులు ఎంపిక అయితే వారు ఏ స్థాయిలో ఇల్లు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం ఆపివేసి సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేయాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా12090 లక్ష్యంతో 11883 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా వాటిలో 5721 ఇండ్లకు ముగ్గు పోసి ప్రారంభించడం జరిగింది. ఇప్పటివరకు 2182 ఇండ్లు బేస్మెంట్ లెవల్ వరకు, 66 ఇండ్లు రూఫ్ లెవల్ వరకు నిర్మాణం పూర్తికాగా 1 ఇల్లు నిర్మాణం పూర్తయింది. 2111 ఇండ్లకు నిర్మాణ దశను బట్టి బిల్లులు చెల్లించడం జరిగింది. 431 మంది నిరుపేద లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం ప్రారంభించుకునేందుకు ఐకెపి మహిళా సంఘాల ద్వారా లింకేజీ రుణం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రెవెన్యూ విక్టర్, లోకల్ బాడీస్ చందర్ నాయక్, పిడి హౌసింగ్ విజయ్ పాల్ రెడ్డి, కామారెడ్డి ఆర్డీవో వీణ, హౌసింగ్ డిఇ సుభాష్, ఏఈలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# దీక్షలతో బీఆర్ఎస్ నేతల, డ్రామాలు మోసాలు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు హైదరాబాద్ లో కల్వకుంట్ల కవిత దీక్షలు చేస్తూ బీసీలపై ప్రేమ చూపిస్తున్నట్లు నటిస్తున్న బీఆర్ఎస్ నాయకులపై మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన ఆత్మాభిమానం ఉంటే ఢిల్లీకి వెళ్లి కెసిఆర్ బిడ్డ కల్వకుంట్ల కవితమ్మ బీసీల కోసం దీక్ష చేయాలని సవాల్ విసిరారు. ఢిల్లీలో లిక్కర్ స్కాం వంటి అవినీతిని నిర్వహించగలిగినవాళ్లు బీసీ హక్కుల కోసం మాత్రం ఎందుకు న్యాయపోరాటం చేయలేరని ప్రశ్నించారు. లిక్కర్ స్కామ్ చేస్తే కమిషన్ వస్తుంది కాబట్టి బీసీల కోసం చేసే దీక్షలతో ప్రయోజనం లేదనే భావనతో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్ లో మోసపూరితమైన దీక్షలు చేస్తున్నారని ఆయన విమర్శించారు.గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి బీసీలు కనిపించలేదని, ఇప్పుడు అధికారాన్ని కోల్పోయిన తర్వాత మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. ప్రజలు ఇప్పుడు మీరు చేసిన తప్పులను మర్చిపోలేరు, వారు మళ్లీ ఆ నాటకాల వలలో పడే స్థితిలో లేరని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే దిశగా కులగణన చేపట్టి బిల్లును అసెంబ్లీలో ఆమోదించిందని తెలిపారు. ఆ బిల్లును గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపినా, బీసీలకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీ ప్రభుత్వం ఇప్పటికీ ఆలస్యం చేస్తూ బీసీ ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.కేవలం మాటలతో కాదు, చేతలతో సామాజిక న్యాయం చేయగలిగేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాకుండా ప్రజలకు ప్రజాప్రభుత్వాన్ని అందిస్తూ విశ్వాసాన్ని గెలుచుకుంటున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో బీసీలు సహా అన్ని వర్గాలకు మెరుగైన సేవలు అందించడం కాంగ్రెస్ లక్ష్యమని పేర్కొన్నారు.

# కార్మికుల వేతనాలు ఇవ్వని ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ వైద్య అధికారులు

## ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు







ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు పనిచేస్తున్న పేషెంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్స్ శానిటేషన్ వర్కర్స్ కార్మికులు గత మూడు నెలల నుండి వేతనాలు రాక నేడు ధర్నాకు దిగిన సంఘటన ఖమ్మం ప్రభుత్వ ఆస్పటల్ నందు అన్ని తామే అయ్యి పనులు చేస్తున్న కార్మికులు పస్తులు ఉంటున్న పట్టించుకోని అధికారులు గత మూడు నెలల నుండి సామాన్య ప్రజానికంగా ఉంటున్న సమస్యల మీద పిల్లల ఫీజులు నిత్యవస ధరలు అత్యధికం ఇంటి కిరాయిలా పెంపు ఇటువంటి సంఘటనలతో 259 మంది కార్మికులు ఎన్నో ఇబ్బందులు ఆటుపోటులు పడుతూ... వాళ్ల సేవలు కొనసాగిస్తున్న వైద్య రంగంలో ఉన్నటువంటి ఉన్నంత అధికారులు నెలకు లక్షల రూపాయలు వేతనాలు తీసుకుంటూ కింద స్థాయి ఉద్యోగస్తుల పట్ల కనికరం లేకుండా ప్రవర్తిస్తున్న విధానానికి కార్మికులు అందరూ తీవ్రమైన వ్యతిరేక విధానాన్ని చూపిస్తున్నారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ తరపున ఉన్న ముగ్గురు మంత్రులు కూడా మా యొక్క 2 సంవత్సరాలు సమస్యలు గురించి పట్టించుకున్న నాధుడు లేడు కేవలం మేము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక ఓటు బ్యాంకు గా మాత్రమే కనబడుతున్నాము తప్ప మినిమం గుర్తింపు లేని పరిస్థితులు కనబడుతున్నాయి. ఎన్నిసార్లు అధికారులు వేడుకున్న చూస్తాము చేస్తాము అని కాలం ఎలా గుచ్చుతున్నారు తప్ప పరిష్కారం దిశగా ఆలోచన చేయడం లేదు. మరియు ప్రాముఖ్యంగా నూతనంగా మారిన సూపర్డెంట్ పక్కన చేరిన వేరే డిపార్ట్మెంట్ వారు కూడా మా శానిటేషన్ విభాగంలో ఎంట్రీ అయ్యి పరిష్కార దిశగా చేసే అధికారిని కూడా దూరం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో మిగతా గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ నందు సూపర్డెంట్ ఉన్న పోస్ట్ కి అటాచ్డ్ గా లేని పోస్టులు ఖమ్మంలో పెట్టుకొని అరాచకాలు సృష్టిస్తున్నారు. ఖమ్మం వైద్య విభాగంలో వారికి సంబంధం లేని విభాగంలో ల్యాబ్ పరికరాలు పట్టించుకోని ఒక పాత రాజకీయ అధికారి అన్ని తానై సూపర్డెంట్ హెూదాలో వ్యవహరిస్తున్న జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఇందుకు పట్టించుకోవడం లేదు సూపర్డెంట్ గాని కలవాలి అన్న మర్యాదపూర్వకంగా అపాయింట్మెంట్ కావాలి అన్నా అన్ని తానై నడిపిస్తూ వ్యవహరిస్తున్న అధికారి గతంలోటీ ఎన్ జి ఓ లో అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇప్పుడు కూడా ఇష్టానుసారంగా డ్యూటీలు చేయకుండా వ్యవహరిస్తున్న పట్టించుకోని జిల్లా అధికార యంత్రాంగం కావున ఇప్పటికైనా ఖమ్మం జిల్లా కలెక్టర్ కి వైద్య విభాగం ఉన్నంత అధికారులకు మా యొక్క సమస్యను పరిష్కరించి మాకు గడిచిన మూడు నెలల వేతనాలు ఇప్పించి రాబోయే నూతన టెండర్ ప్రక్రియలో ఇప్పుడున్న ఖర్చులు నిమిత్తం పరిశీలన చేసి కనీస వేతనం నెలకు 26000/- ఇచ్చే రీతిగా జిల్లా కలెక్టర్ చొరవ చేసుకొని పరిష్కరించాలని ఖమ్మం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందు పనిచేస్తున్న 259మంది కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రామరాజు సేవలు అమోఘం అన్న బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాంరెడ్డి



గజ్వేల్ ఆగస్టు 06 ( ప్రజా గొంతుక ) భద్రాచల రామయ్య తలంబ్రాలు, స్వామి వారి శేష వస్త్రాలను బుధవారం నాడు రెడ్డి జాగృతి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు, బీజేపీ కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు పాలకొల్లు వెంకట్ రాంరెడ్డి దంపతులకు భద్రాచల తలంబ్రాల పవిత్రత తెలియజేసి అందజేసి ఆశీర్వాచనాలు అందించారు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. భద్రాచల సీతారాముల కళ్యాణానికి పెద్ద ఎత్తున గోటి తలంబ్రాలు అందించిన ఘనత వీరిది అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ భద్రాచలం వెళ్లలేకపోయినా కూడా మాకు భద్రాచల తలంబ్రాలు అందుకోవడం మా అదృష్టం అని రామకోటి రామరాజు సేవలు అమోఘం అని కొనియాడారు. భక్తి భావాన్ని ప్రతి వ్యక్తిలో%బ% పెంపొందించడం చాలా గొప్ప విషయం అన్నారు. భద్రాచల తలంబ్రాలు కొన్నైనా మన ఇంటిలో ఉంటే శ్రీరామరక్ష అన్నారు.

## తెలంగాణ బాధను తన గాత్రం ద్వారావ్యక్తం చేసినయుద్ధ నౌక

# గద్దర్ ఘనంగా రెండవ వర్ధంతి కార్యక్రమం



ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గం లోని చిలుక నగర్ డివిజన్ నందు చిలుక నగర్ మాల సంక్షేమ సంఘం భవనంలో మేడ్చల్ జిల్లా ఆల్ ఇండియా షెడ్యూల్ కులాల పరిరక్షణ సంఘం అధ్యక్షులు, చిలకనగర్ మాల సంక్షేమ సంఘం, అధ్యక్షులు మాస శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా గద్దర్ అన్న రెండవ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాస శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ నే శ్వాసగా ఊపిరిగా తన గాత్రంతో తెలంగాణను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి యుద్ధ నౌక గద్దర్. అలాంటి వ్యక్తిని తలుచుకోవడంఎంతో గొప్ప విషయమని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో చిలుక నగర్ మాల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మంచినీళ్ల శ్రీనివాస్, మాల సంఘం సీనియర్ సభ్యులు పడిగం రాంనర్సయ్య ,దేవుళ్ళ పురుషోత్తం, కొంగర రామచంద్రం ,అనముల వీరు, ప్రసాద్ తదితరులు పాల్గొనడం జరిగినది

# లైఫ్ స్ప్రింగ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం..




మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ నందురాజీవ్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు బుధవారం లైఫ్ స్ప్రింగ్ హాస్పిటల్ డాక్టర్ మౌనిక మేడం ఆధ్వర్యంలో ఉచితంగా హెల్త్ క్యాంపును నిర్వహించడం జరిగింది. డాక్టర్ మౌనిక మాట్లాడుతూ మహిళలకు ఎలాంటి సమస్యలు ఉన్న మా హాస్పిటల్ ను సందర్శించగలరని కోరారు, సిజేరియన్ డెలివరీ అయిన, సాధారణ డెలివరీ అయిన మా హాస్పిటల్లో సామాన్యులకు తక్కువ ఫిజుకే చేయబడుతుంది అని తెలిపారు .ఇప్పటి వరకు 8500 ంఆరోగ్య కారమైన శిశువుల డెలివరీలు మా ప్రత్యేకత అని తెలిపారు. అలాగే మీకు ఎలాంటి సమస్యలు ఏర్పడిన ఎప్పుడైనా అతి తక్కువ పేజీతో మీ ఆరోగ్య సమస్యలను తగ్గించడంలో ముందు ఉంటాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ నగర్ కాలనీ వాసులు /డబుల్ బెడ్ రూమ్ మహిళలు...ఎదుల రేణుక, చిప్పల రజినీ,గంగమ్మ,మంగమ్మ,కోకిల రాణి,శ్రీలత,జయమ్మ, తదితరులు పాల్గొన్నారు...

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# బీసీ రిజర్వేషన్లు సాధించి తీరుతాం..




కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆంజనేయులు,అశోక్ కుమార్.నాడు తెలంగాణ కోసం.. నేడు బీసీ రిజర్వేషన్లు పోరాడి సాధిస్తాం.42 శాంతం బీసీ బిల్లును ఆమోదించే వరకు మా పోరాటం ఆగదు. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):జంతర్ మంతర్‌లో జరిగిన బీసీ ధర్నాలో కుల్కచర్ల,చౌడాపూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,ఎల్పటి అశోక్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ఆమోదించాలంటూ,ధర్నాలో నినాదాలు ఇవ్వడం జరిగింది.ఎట్టి పరిస్థితుల్లో పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంతో పాటు భారత దేశంలో బీసీ రిజర్వేషన్లను సాధించి తీరుతామని అన్నారు.ఇవాళ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ల సాధనకు కాంగ్రెస్ చేపట్టిన మహాధర్నాలో కాంగ్రెస్ ఎంపీలు,ఎమ్మెల్యేలు,ఏఐసీసీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్గాంధీలతో పాటు,ఇండియా కూటమి పార్టీల ఎంపీలు పాల్గొన్నారని తెలిపారు.కేంద్ర బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ ను ఆమోదించే వరకు విడిచి పెట్టే ప్రసక్తే లేదని అన్నారు.నాడు తెలంగాణ ఉద్యమంతో రాష్ట్రాన్ని సాధించామని,నేడు బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడి సాధిస్తామని అన్నారు.పార్లమెంటులో బీసీ బిల్లుపై చర్చ జరగాలని డిమాండ్ చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణలో బిల్లు తెచ్చామని సీఎం రేవంత్ చెప్పారు.అసెంబ్లీలో బిల్లు ఆమోదించామని,అసెంబ్లీ పంపిన బిల్లులు గవర్నర్,రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నాయన్నారు.ఈ బిల్లును ఆమోదించాలని రాష్ట్రపతిని కోరుతున్నామని చెప్పారు.బీసీ బిల్లును ఆమోదించే వరకూ కాంగ్రెస్ పోరాటం కొనసాగుతోందని స్పష్టం చేశారు.రాహుల్ గాంధీ హామీ బీసీ బిల్లుపై తీర్మానం చేశారని అన్నారు.బిల్లు అసెంబ్లీలో ప్రవేశ పెట్టినపుడు బిజెపి ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారని గుర్తు చేశారు. కేంద్రం నుంచి 3 నెలలుగా ఎలాంటి స్పందన లేదని విమర్శించారు. ప్రధాని మోడీ బీసీ అని చెప్పుకుంటారు కానీ బీసీల బిల్లుపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.రాహుల్ గాంధీ పోరాటం వల్లే జనగణనలో కులగణన జరుగుతుందని చెప్పుకొచ్చారు.42 శాతం బిల్లు ఆమోదం తెలిపే వరకు మేము పోరాటం చేస్తామన్నారు.బండి సంజయ్ బిసి బిడ్డ అంటాడు కానీ ఎందుకు బిల్లు గురించి మాట్లాడటం లేదని నిలదీశారు.కేంద్ర బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ ను ఆమోదించే వరకు విడిచి పెట్టే ప్రసక్తే లేదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.



# ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి బిక్కాజీపల్లి గ్రామం బి ఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి చేరికలు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దుగ్గొండి మండలం బిక్కాజీపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేరుగు కట్టమల్లు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలో గోపరబోయిన శ్రీనివాస్,తాత రాజేందర్ లు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి నాయకత్వం మెచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని,కాంగ్రెస్ వల్లే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని నమ్మకంతో,కాంగ్రెస్ పార్టీ అవలంబించే సంక్షేమ పథకాలు ఆకర్షితులై పార్టీలో చేయడం జరిగిందని నూతనంగా పార్టీలో చేరిన వారు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ పాలన నడుస్తుందన్నారు.తనను నమ్మి వచ్చిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని,ప్రజా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని నర్సంపేట నియోజకవర్గంలో అర్హుడైన ప్రతి లబ్ధిదారుడికి అందే వరకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి,దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్,మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ,క్లస్టర్ ఇంచార్జి బొల్లపెల్లి రాము,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ,సీనియర్ నాయకులు బండారి రమేష్,నల్ల రవి,గుండెకారి నర్సింగరావు,బండారి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహాలపై.అధికారులతో రివ్యూ.




ప్రజాగొంతుక కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి 6 ఆగస్టు 2025.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిలో రాష్ట్రస్థాయిలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మరియు జిల్లా అధికార యంత్రంగాన్ని అభినందించిన రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ సెక్రటరీ మరియు ఎండి వీపీ గౌతమ్.బుధవారం హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వీపీ గౌతం బిక్నూర్ మండలం బస్వాపూర్ గ్రామంను హౌసింగ్ అధికారులతో మరియు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో కలిసి జిల్లాలోని బిక్నూరు మండలకేంద్రంలో ఫిల్టర్ రూప్ టెక్నాలజీ ద్వారా నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను మరియు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను, దోమకొండ మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సందర్భంగా ఇసుక సరఫరా, బిల్లుల చెల్లింపు అంశాలపై లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉచితంగా ఇసుక సరఫరా అయ్యేలా చూడాలని, దశలవారీగా నిర్మాణం జరిగిన కొద్దీ బిల్లులు వెంటనే లబ్ధిదారులకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉన్నదని, ఇందిరమ్మ లబ్ధిదారులచే ఇండ్ల నిర్మాణం ప్రారంభించడం, ఇండ్ల నిర్మాణాలకు ఇసుక, మొరం మరియు ఇతర మెటీరియల్, బిల్లుల చెల్లింపులలో ఎక్కడ సమస్య రాకుండా క్లస్టర్ వారిగా అధికారులను నియమించి అధికారులతో సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలలో పర్యటిస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు మరియు ఇండ్ల నిర్మాణంలో పాలుపంచుకుంటున్న అన్ని స్థాయిల అధికారులకు అభినందనలు తెలిపారు. బిక్నూర్ మండల కేంద్రంలో ఫిల్టర్ రూప్ పద్ధతిలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ హౌసును చూడడం జరిగిందని, మామూలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కంటే ఈ పద్ధతిలో నిర్మించుకోవడం వలన నిర్మాణ వ్యయం తగ్గడమే కాకుండా ఇల్లు వేసవి కాలంలో చల్లగా మరియు శీతాకాలంలో వెచ్చగా ఉంటుందని లబ్ధిదారులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులను, మేస్త్రి లను తీసుకెళ్లి క్షేత్రస్థాయిలో చూపించాలన్నారు. ఇసుక అనేది ప్రభుత్వ ఆస్తి అని ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరు ఇసుక సరఫరా చేసిన అది చట్ట విరుద్ధం అని అలాంటి వారిపై నిగా పెట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే సమయంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇలాంటి సమస్య ఇసుక రాకుండా హౌసింగ్ అధికారులు తాసిల్దార్ మరియు ఎంపీడీవోలతో సమన్వయం చేసుకొని ఉచితంగా ఇసుక టోకెన్లు అందించాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మాత్రమే ఇసుక రవాణా కొరకు ట్రాక్టర్లకు, లేబర్స్ లబ్ధిదారులు చార్జీలు చెల్లించేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. తద్వారా ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎక్కువ వారం లబ్ధిదారుల పైన పడకుండా ఉంటుందని అన్నారు. అదేవిధంగా ఏర్పాటు చేసిన మండల స్థాయి ధరల నియంత్రణ కమిటీ కంకర, రాడ్లు, సిమెంటు, ఇటుకలు సరఫరా అయ్యేలా చూడాలని, మేస్త్రీలు అధిక మొత్తంలో నిర్మాణ చార్జీలు తీసుకోకుండా చూడాలని అన్నారు. హౌసింగ్ ఇంజనీర్లు ప్రతిరోజు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహాలను సందర్శించి లబ్ధిదారులకు సూచనలు, సలహాలు ఇస్తూ నాణ్యతగా ఇల్లు నిర్మాణం జరిగేలా చూడాలన్నారు. వారం వారం లబ్ధిదారులకు బిల్లును చెల్లించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మట్టి గట్టిగా ఉంటుందని అన్ని ప్రాంతాలలో నిర్మాణానికి పిల్లర్స్ అవసరం లేవని అన్నారు. ప్లింత్ భీమ్ మాత్రమే వేసుకోవాలి తప్ప కాలమ్స్ మరియు పిల్లర్స్ వేసుకోవాలని లబ్ధిదారులపై ఒత్తిడి తీసుకురావద్దని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా అనర్హులు ఎంపిక అయితే వారు ఏ స్థాయిలో ఇల్లు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం ఆపివేసి సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేయాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా12090 లక్ష్యంతో 11883 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా వాటిలో 5721 ఇండ్లకు ముగ్గు పోసి ప్రారంభించడం జరిగింది. ఇప్పటివరకు 2182 ఇండ్లు బేస్మెంట్ లెవల్ వరకు, 66 ఇండ్లు రూఫ్ లెవల్ వరకు నిర్మాణం పూర్తికాగా 1 ఇల్లు నిర్మాణం పూర్తయింది. 2111 ఇండ్లకు నిర్మాణ దశను బట్టి బిల్లులు చెల్లించడం జరిగింది. 431 మంది నిరుపేద లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం ప్రారంభించుకునేందుకు ఐకెపి మహిళా సంఘాల ద్వారా లింకేజీ రుణం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రెవెన్యూ విక్టర్, లోకల్ బాడీస్ చందర్ నాయక్, పిడి హౌసింగ్ విజయ్ పాల్ రెడ్డి, కామారెడ్డి ఆర్డీవో వీణ, హౌసింగ్ డిఇ సుభాష్, ఏఈలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



# మృతదేహానికి నివాళులర్పించిన

పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ జడ్పీటీసీ సభ్యులు కీ!!శే!! బూర ఆగయ్య గౌడ్ పెద్ద కుమారుడు నేడు ఉదయం భూపతిపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన బూర అశోక్ గారి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవికుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళీ, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం భరత్ రెడ్డి, సామల ప్రశాంత్, వీరన్న, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు

# 105 యూనిట్ల రక్తాన్ని దానం చేసి చైతన్య స్ఫూర్తిని చాటుకున్న యువత



బి ఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజకుమార్ ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మరియు ప్రొఫెసర్ జయశంకర్ సార్ పుట్టినరోజు సందర్భంగా నర్సంపేట పట్టణంలో నెక్కొండ రోడ్ లో గల గ్రీన్ స్టార్ హాస్పిటల్ నందు , రెడ్ క్రాస్ మరియు సంజీవిని బ్లడ్ బ్యాంకుల ద్వారా మెగా రక్తదాన శిబిరం నిర్వహించడమైనదిగత ఎనిమిది సంవత్సరాలుగా వీరి ఇద్దరి పుట్టిన రోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాము అందులో భాగంగా నేడు నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 105 మంది యువకులు రక్తదానం చేసి వారి యొక్క చైతన్య స్ఫూర్తిని చాటుకున్నారుసామాజిక చైతన్య కలిగిన యువత తమ వంతు బాధ్యతగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవడం ఎంతో స్ఫూర్తినిచ్చిందని ఈ సందర్భంగా తెలిపారుమెగా రక్తదాన శిబి రంలో పాల్గొని రక్త దాతలుగా నిలిచిన నియోజకవర్గం యువకులకు బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులకు మా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు, విజయవంతం చేసిన యువతకు ధన్యవాదాలుఅనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారుమెగా రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదాతలను అభినందించిన రాష్ట్ర నాయకులు రాయుడి రవీందర్ రెడ్డి జిల్లా నాయకులు నల్ల మనోహర్ రెడ్డి లెక్కల విద్యాసాగర్ రెడ్డి , నామాల సత్యనారాయణ ,పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి మాజీ ఎంపీపీ కాట్ల భద్రయ్య పిఎసిఎస్ చైర్మన్ ఊరటి రవి బిఆర్టియు జిల్లా అధ్యక్షులు యువరాజు ,మాజీ కౌన్సిలర్ మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు యూత్ నాయకులు



# వనప్రేమి అవార్డు గ్రహీత గోక రామస్వామి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న

పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట యునెస్కో ఇండియా వైస్ ప్రెసిడెంట్, వనప్రేమి అవార్డు గ్రహీత గోక రామస్వామి గారి పుట్టినరోజు సందర్భంగా గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గోక వినోద్ బాబు-స్వప్న దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ గారిని శాలువాతో సత్కరించిన గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ యాజమాన్యంఅనంతరం పుష్పగుచ్చం అందించి, కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలియజేసి, మొక్కలను నాటిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి కుమార్, బీరం భరత్ రెడ్డి, చైల్డ్ లైన్ ఆర్గనైజర్ బెజ్జంకి ప్రభాకర్, వినియోగదారుల మండలి అధ్యక్షుడు గీరగాని సుదర్శన్ గౌడ్, స్వచ్ఛంద సంస్థ వెంకటస్వామి, ఆంగోతు బాలు, ఆంగోతు వీరన్న, సామల ప్రశాంత్, మచ్చకంటి మనోజ్, గోకా లీలావతి మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 07 ఆగస్ట్ 2025

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో కామారెడ్డి జిల్లా. మొదటి స్థానం.

**హౌసింగ్ కార్పొరేషన్ ఏం. డి. గౌస్. ప్రకా గొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్.**




ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిలో రాష్ట్రస్థాయిలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మరియు జిల్లా అధికార యంత్రంగాన్ని అభినందించిన రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ సెక్రటరీ మరియు ఎండి వీపీ గౌతమ్. బుధవారం హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వీపీ గౌతం బిక్నూర్ మండలం బస్సాపూర్ గ్రామంను హౌసింగ్ అధికారులతో మరియు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో కలిసి జిల్లాలోని బిక్నూరు మండలకేంద్రంలో ఫిల్టర్ రూప్ టెక్నాలజీ ద్వారా నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను మరియు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను, దోమకొండ మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సందర్భంగా ఇసుక సరఫరా, బిల్లుల చెల్లింపు అంశాలపై లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉచితంగా ఇసుక సరఫరా అయ్యేలా చూడాలని, దశలవారీగా నిర్మాణం జరిగిన కొద్దీ బిల్లులు వెంటనే లబ్ధిదారులకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉన్నదని, ఇందిరమ్మ లబ్ధిదారులచే ఇండ్ల నిర్మాణం ప్రారంభించడం, ఇండ్ల నిర్మాణాలకు ఇసుక, మొరం మరియు ఇతర మెటీరియల్, బిల్లుల చెల్లింపులలో ఎక్కడ సమస్య రాకుండా క్లస్టర్ వారిగా అధికారులను నియమించి అధికారులతో సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలలో పర్యటిస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు మరియు ఇండ్ల నిర్మాణంలో పాలుపంచుకుంటున్న అన్ని స్థాయిల అధికారులకు అభినందనలు తెలిపారు. బిక్నూర్ మండల కేంద్రంలో ఫిల్టర్ రూప్ పద్ధతిలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ హౌసును చూడడం జరిగిందని, మామూలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కంటే ఈ పద్ధతిలో నిర్మించుకోవడం వలన నిర్మాణ వ్యయం తగ్గడమే కాకుండా ఇల్లు వేసవి కాలంలో చల్లగా మరియు శీతాకాలంలో వెచ్చగా ఉంటుందని లబ్ధిదారులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులను, మేస్త్రి లను తీసుకెళ్లి క్షేత్రస్థాయిలో చూపించాలన్నారు. ఇసుక అనేది ప్రభుత్వ ఆస్తి అని ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరు ఇసుక సరఫరా చేసిన అది చట్ట విరుద్ధం అని అలాంటి వారిపై నిగా పెట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే సమయంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇలాంటి సమస్య ఇసుక రాకుండా హౌసింగ్ అధికారులు తాసిల్దార్ మరియు ఎంపీడీవోలతో సమన్వయం చేసుకొని ఉచితంగా ఇసుక టోకెన్లు అందించాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మాత్రమే ఇసుక రవాణా కొరకు ట్రాక్టర్లకు, లేబర్స్ లబ్ధిదారులు చార్జీలు చెల్లించేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. తద్వారా ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎక్కువ వారం లబ్ధిదారుల పైన పడకుండా ఉంటుందని అన్నారు. అదేవిధంగా ఏర్పాటు చేసిన మండల స్థాయి ధరల నియంత్రణ కమిటీ కంకర, రాడ్లు, సిమెంటు, ఇటుకలు సరఫరా అయ్యేలా చూడాలని, మేస్త్రీలు అధిక మొత్తంలో నిర్మాణ చార్జీలు తీసుకోకుండా చూడాలని అన్నారు. హౌసింగ్ ఇంజనీర్లు ప్రతిరోజు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహాలను సందర్శించి లబ్ధిదారులకు సూచనలు, సలహాలు ఇస్తూ నాణ్యతగా ఇల్లు నిర్మాణం జరిగేలా చూడాలన్నారు. వారం వారం లబ్ధిదారులకు బిల్లును చెల్లించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మట్టి గట్టిగా ఉంటుందని అన్ని ప్రాంతాలలో నిర్మాణానికి పిల్లర్స్ అవసరం లేవని అన్నారు. ప్లింత్ భీమ్ మాత్రమే వేసుకోవాలి తప్ప కాలమ్స్ మరియు పిల్లర్స్ వేసుకోవాలని లబ్ధిదారులపై ఒత్తిడి తీసుకురావద్దని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా అనర్హులు ఎంపిక అయితే వారు ఏ స్థాయిలో ఇల్లు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం ఆపివేసి సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా12090 లక్ష్యంతో 11883 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా వాటిలో 5721 ఇండ్లకు ముగ్గు పోసి ప్రారంభించడం జరిగింది. ఇప్పటివరకు 2182 ఇండ్లు బేస్మెంట్ లెవల్ వరకు, 66 ఇండ్లు రూఫ్ లెవల్ వరకు నిర్మాణం పూర్తికాగా 1 ఇల్లు నిర్మాణం పూర్తయింది. 2111 ఇండ్లకు నిర్మాణ దశను బట్టి బిల్లులు చెల్లించడం జరిగింది. 431 మంది నిరుపేద లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం ప్రారంభించుకునేందుకు ఐకెపి మహిళా సంఘాల ద్వారా లింకేజీ రుణం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రెవెన్యూ విక్టర్, లోకల్ బాడీస్ చందర్ నాయక్, పిడి హౌసింగ్ విజయ్ పాల్ రెడ్డి, కామారెడ్డి ఆర్డీవో వీణ, హౌసింగ్ డిఇ సుభాష్, ఏఈలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా
# ప్రొఫెసర్ జయశంకర్91వజయంతి



గండీడ్ మండలం ఆగస్టు 6 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణ దేవి మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆగస్టు 6 1934 సంవత్సరం హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేటలో లక్ష్మీకాంతరావు మహాలక్ష్మి దంపతులకు జన్మించాడు తెలుగు ఉర్దూ హిందీ ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు ఆర్థిక శాస్త్రంలో పిహెచ్డి పట్టా పొంది ప్రిన్సిపాల్ గారి రిజిస్టర్ గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్గా ఉన్నత పదవులు పొందారు 1969 తెలంగాణ ఉద్యమంలో అంతకుముందు నాన్ ముల్కి ఉద్యమంలో సాంబార్ ఇడ్లీ గో బ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఎన్నో పుస్తకాలు రాశాడు జయశంకర్ తన జీవితాన్ని ఆస్తిని తెలంగాణ కోసం అంకితం చేశాడు ఇప్పుడైతే నాకు ఒకే కోరిక మిగిలింది తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కల్లారా చూడాలి తర్వాత మరణించాలి అనేవాడు తెలంగాణకు జరుగుతున్న అన్యాయాల పట్ల అసమానతుల పట్ల తీవ్రంగా పోరాటం చేశాడు రెండు సంవత్సరాల పాటు ఇంద్ర గొంతు క్యాన్సర్ తో బాధపడి 2011 సంవత్సరం జూన్ 21 తేదీన తుది శ్వాస విడిచారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణ దేవి, ఉపాధ్యాయులు పగిద్యాల్ బోరు కృష్ణయ్య, బి.మల్లేష్, కె. వెంకటయ్య, కె. సికిందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదారం 3 అంగన్వాడీ సెంటర్లో టీచర్
# మీనా ఆధ్వర్యంలో అన్నప్రాసన

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం బుధవారం మాదారం అంగన్వాడి 3 సెంటర్లో అంగన్వాడీ టీచర్ కుసనపల్లి మీనా ఆధ్వర్యంలో అన్నప్రాసన కార్యక్రమం శ్రీదేవి తిరుపతి దంపతుల మనువరాలు ఆర్ణిక కు అన్నప్రాసన కార్యక్రమం అంగన్వాడి సెంటర్లో నిర్వహించినారు అనంతరం టీచర్ మీనా మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు సమాజంలో ముఖ్యమైన భూమికను పోషిస్తున్నారు, మహిళలు





గర్భవతులైన నాటినుండి వారికి పోషిక ఆహారం అందిస్తూ, ఎల్లవేళలా తగిన సూచనలు సలహాలు తెలియజేస్తూన్నారు. గర్భిణుగా ఉన్న మహిళల పట్ల రెండవ తల్లిగా వారి ఆలనా పాలన చూస్తున్నారు. దీనిలో భాగంగానే తల్లుల సంరక్షణ బాధ్యత మరియు వారి పిల్లల సంరక్షణ బాధ్యతలు కూడా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. వీధి నిర్వహణలోభాగంగా ఎన్నో వినూత్నమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామాల్లో మంచి ప్రశాంశాలు అందుకుంటున్నారని అంతేకాకుండా బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతకు సంబంధించి విషయాలను తెలియజేసింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ లబ్ధిదారులు, పిల్లలు, బాలింతలు, గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని హర్షం వ్యక్తం చేశారు



వెంకటాపురం ఆగస్టు 6 ప్రజా గొంతుక దినపత్రిక : ఈరోజు వెంకటాపురం, సిపిఎం, పార్టీ చేపట్టిన మండల బంద్ విజయవంతమైనది. వెంకటాపురం ప్రజలు మరియు దుకాణదారులు స్వచ్ఛందంగా బందును పిలుపునిచ్చారు. బందు కి కారణం గత కొన్ని రోజుల నుండి వెంకటాపురం నుంచి భద్రాచలం వెళ్లే రోడ్డు గుంతలు పడి రవాణా వ్యవస్థ ఆర్టీసీ బస్సు ప్రయాణం మరియు వాహనదారులకు ప్రయాణం ప్రాణాంతకంగా మారింది. వెంకటాపురం వాజేడు మండలం లో రోజు కొన్ని వందల లారీలు ఇక్కడ నుండి ఇసుక వరంగల్,మరియు,హైదరాబాద్,కి లారీలతో తరలిస్తున్నారు. వాటి వల్ల అధిక లోడ్ భారాన్ని తట్టుకోలేక బీటీ రోడ్లు గుంతలు పడి ప్రయాణికులకు నరకప్రాయంగా మారినాయి. దీనివలన భద్రాచలం నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులను నెల రోజుల నుంచి నిలిపి వేశారు. దీనిని భద్రాచలం ఎమ్మెల్యే కాని కాంగ్రెస్ ప్రభుత్వం కాని పట్టించుకోవట్లేదని సిపిఎం మండల జిల్లా కార్యదర్శి గ్యానం వాసు మరియు కట్ల చారి పార్టీ సభ్యులు తదితరులు పాల్గొని బంద్ ప్రకటించారు. దీనికి మద్దతుగా వెంకటాపురం, వాజేడు మండలం వాసులు సంపూర్ణ మద్దతు తెలిపారు. మరియు దుకాణదారులు తిరువ్యాపారులు దీనికి మద్దతు తెలిపారు. ఇకనైనా వెంకటాపురం, చెర్ల రోడ్డు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# రాజీవ్ గాంధీ నగర్లో సీసీ రోడ్డు డ్రైనేజీ శంకుస్థాపన



కుత్బుల్లాపూర్ ఆగస్టు 06 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని రోడ్డు నం.16వ వార్డు రాజీవ్ గాంధీ నగర్ లో సీసీ రోడ్డు, డ్రైనేజీ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించగా సమ్యసపై స్పందించి మున్సిపల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోలన్ కృష్ణా రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి,ఎన్ఎంసీ కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి, తడకండి సాయిరాజ్, ఎర్రోళ్ల విష్ణు, ఎత్తరి నాని, మొహమ్మద్ షకిల్, బొమ్రాజ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వలమోడల్ స్కూల్లోసైబర్మోసాల పై అవగాహన సదస్సు సిఐ సర్వయ్య




ప్రజాగొంతుక/ కేసముద్రం/ ఆగస్టు/ 6 కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ నందు సైబర్ మోసాలపై అవగాహన సదస్సు కళాశాల ప్రిన్సిపాల్. పరిమి నవీన్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధి, కేసముద్రం సీఐ సర్వయ్య మాట్లాడుతూ రోజురోజుకు సైబర్ మోసం బాగా జరుగుతున్నాయి. ఎవరికి ఓటిపి చెప్పవద్దు చిన్న చిన్న లోన్స్ యాప్ ద్వారా తీసుకోకూడదు ముఖ్యంగా అమ్మాయిలు ఇంస్టాగ్రామ్ లో వాట్సాప్ లో డీపీగా మీ ఫోటోలు పెట్టకూడదు అని సూచించారు విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఉండి నైతిక విలువలు సంపాదించాలి గురువులకు మీ తల్లిదండ్రులకు పేరు తెప్పించాలి అని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై మురళీధర్ రాజ్, నరేష్, ఉపాధ్యాయులు వీరబాబు, యాకయ్య, కృష్ణ, పార్థసారథి, రమేష్, చంద్రమోహన్, చంద్రశేఖర్, సోమయ్య,సురేందర్, నరసయ్య, దుర్గాప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ లలిత తదితరులు పాల్గొన్నారు

# దళిత బహుజన పీడిత వర్గాల ప్రజా గొంతుక గద్దర్.
## ఏం.ఆర్ పి.ఎస్... నాయకులు పల్లె స్వామి



రామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.మద్దికుంట. ఏం. ఆర్. పి. ఎస్. ఉప అధ్యక్షులు పల్లె స్వామి మాట్లాడుతూ గద్దర్ అత్యంత పేదరికంలో దళిత కుటుంబంలో జన్మించి అనేక కష్టనష్టాలు ఎదుర్కొనే ఆర్ఈసి ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ చదువుతూ ఆర్ ఎస్ యు విద్యార్థి సంఘంలో పనిచేస్తూ అనేక కార్యక్రమాలలో పాల్గొనడం పాల్గొనటంతో పాటు తెలంగాణలో దళిత గిరిజన బహుజన పీడిత వర్గాల కోసం కాలుకి గజ్జ కట్టుకొని గ్రామ గ్రామానికి వెళ్లి ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకై నిలబడ్డారు. ఉద్యమాల్లో పనిచేస్తున్న బ్యాంకు ఉద్యోగాన్ని సంపాదించి కొంతకాలం పనిచేసిన అనంతరం విప్లవ ఉద్యమాలకు ఆకర్షితులై కొన్ని సంవత్సరాలపాటు అజ్ఞాత జీవితం గడిపారు తెలంగాణకు జరుగుతున్న పాట రూపంలో రూపంలో తెలంగాణ ప్రజల గొంతుకగా గద్దర్ నిలిచారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# దళిత బహుజన పీడిత వర్గాల

ప్రజా గొంతుక ప్రజాయుద్ధనౌక గద్దర్ ప్రజాగొంతుక. డెస్క్. కరుణాకర్ గుగులోతు కిషన్ నాయక్ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు ప్రజా యుద్ధ నౌక గద్దర్ రెండో వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాయుద్ధనౌక గద్దర్ కు నివాళులు అర్పించటం జరిగింది ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి గుగులోత్ కిషన్ నాయక్ గారు గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ గద్దర్ అత్యంత పేదరికంలో దళిత కుటుంబంలో జన్మించి అనేక కష్టనష్టాలు ఎదుర్కొనే ఆర్ఈసి ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ చదువుతూ ఆర్ ఎస్ యు విద్యార్థి సంఘంలో పనిచేస్తూ అనేక కార్యక్రమాలలో పాల్గొనడం పాల్గొనటంతో పాటు తెలంగాణలో దళిత గిరిజన బహుజన పీడిత వర్గాల కోసం కాలుకి గజ్జ కట్టుకొని గ్రామ గ్రామానికి వెళ్లి ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకై నిలబడ్డారు. ఉద్యమాల్లో పనిచేస్తున్న బ్యాంకు ఉద్యోగాన్ని సంపాదించి కొంతకాలం పనిచేసిన అనంతరం విప్లవ ఉద్యమాలకు ఆకర్షితులై కొన్ని సంవత్సరాలపాటు అజ్ఞాత జీవితం గడిపారు తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని పాట రూపంలో రూపంలో తెలంగాణ ప్రజల గొంతుకగా చివరి వరకు నిలబడ్డారని తన జీవితాంతం ప్రశ్నించే గొంతుగా కిందివర్గాల హక్కుల కోసం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సామ పాపన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు దొడ్డేల రామ్మూర్తి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి భూక్య శ్రీనివాస్ గిరిజన హక్కుల సంఘం జిల్లా కన్వీనర్ వాసం ఆనంద్ అడ్వకేట్ జరుపుల బుద్ధియా నాయక్ డిప్యూటీ తాసిల్దార్ ఉప్పలయ్య భగత్ సింగ్ స్టడీ సర్కిల్ చేకూరి గణేష్, చెన్నూరి వెంకన్న, గడి సందు రామన్న, రసమాల ఎల్లయ్య, దుర్గి నరసయ్యతదితరులు పాల్గొన్నారు

# ప్రజల ప్రాణాలు పోతున్న ప్లేట్ లెట్స్ మిషన్ ను ప్రారంభించరా..?



రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..కామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా కేంద్రంలోనీ ప్రభుత్వ వైద్యశాలలో డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న బాధితుల కోసం 40 లక్షల రూపాయలతో సింగిల్ డోనర్ ప్లేట్ లెట్స్ సపరేషన్ మిషన్ తీసుకురావడం జరిగిందని దానిని ఇప్పటివరకు ఉపయోగించడం లేదని, ఈ సపరేషన్ కు కావలసిన కిట్స్ లేకపోవడంతో ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే డెంగ్యూ వ్యాధి బాధితులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 40 లక్షలను వెచ్చించి తీసుకువచ్చిన ఈ మిషన్ వినియోగించాలని ఆలోచన ప్రభుత్వ వైద్యశాల అధికారులకు లేదని ప్రజాధనం దుర్వినియోగం అవడమే కాకుండా పేదలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి దీనిని వినియోగంలోకి తీసుకువచ్చి డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారి ప్రాణాలను కాపాడాలని అన్నారు ప్రతి సంవత్సరం కామారెడ్డి జిల్లాలో డెంగ్యూ వ్యాధితో మృతి చెందడం జరుగుతుందని ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఉన్న వైద్యశాలలలో బాధితులు ఉన్నారని అన్నారు. సకాలంలో ప్లేట్ లెట్స్ దొరకక నిజామాబాద్ హైదరాబాద్ కి వెళ్లాల్సిన పరిస్థితులు జిల్లా కేంద్రంలో నెలకొని ఉన్నాయని తెలియజేశారు.

# అంగన్వాడీ కేంద్రంలో "తల్లిపాల వారోత్సవాలు"

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 6 ప్రజా గొంతుక ప్రతినిధి (గాజుల ప్రభాకర్)



బుధవారం రోజున జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం చిల్వకోడూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా పిల్లలకి "అన్నప్రసన్న, అక్షరాభ్యాసం, శ్రీమంతలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుపర్వేజర్ మాట్లాడుతూ గర్భిణీ బాలింతలు మరియు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని మరియు బిడ్డకు పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని ఆరునెలలు వచ్చేసరికి తల్లిపాలు బిడ్డకు అమృతం వంటివని వ్యాధి నిరోధక శక్తిని కల్గిస్తాయి తొందరగా జీర్ణం అవుతాయి అనేక పోషకాలు ఉంటాయి కాబట్టి పిల్లలకు రెండు సంవత్సరాల వచ్చే వరకు అనుబంధ పౌష్టిక ఆహారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జానకి,ఏఎన్ఎంలు విమల, సుమలత ఆశావర్కర్లు ఎ.వకుళ, జి.స్వప్న ,సఖీటిం వాలు హెల్త్ లైన్ కొడినేటర్. శ్రీకాంత్,లత రాజేశం అంగన్వాడి టీచర్లు కె.విజయలక్ష్మి,గంగాభవాని, జి.నర్మద,ఆయా జమున తల్లులు,పిల్లలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మానవతా మూర్తిగా మెరిసిన ఎమ్మెల్యే శంకర్



లింగంధన గ్రామస్తుడికి రూ. 2.50 లక్షల సహాయం స్పందనతో ప్రాణవాయువై మారిన ప్రజానేత షాద్ నగర్/ఆగస్టు 06(ప్రజా గొంతుక) కేశంపేట మండలంలోని,లింగంధన గ్రామ వాసి :తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న లింగంధన గ్రామస్తుడికి సకాలంలో ఆర్థిక సహాయం అందిస్తూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మానవతా మూర్తిగా నిలిచారు.గ్రామానికి చెందిన ముత్యాల రాములు (తండ్రి: పోషయ్య) కొంతకాలంగా అనారోగ్యంతో పోరాడుతున్నారు. దీనిని గుర్తించిన గ్రామ నాయకులు విషయం ఎమ్మెల్యే శంకర్ దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలిసిన వెంటనే స్పందించిన శంకర్, రెండున్నర లక్షల రూపాయల విలువైన వైద్య సహాయం (అధికార పత్రం రూపంలో) మంజూరు చేశారు.ఈ ఆర్థిక సహాయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు బాధితునికి అందజేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బండెల రాజేందర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ నాగిళ్ళ ప్రతాప్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నెల్లికంటి బాలయ్య, సీనియర్ నాయకులు నాగిళ్ళ పురుషోత్తం, మాజీ వార్డు సభ్యుడు గొడుగు యాదయ్య పాల్గొన్నారు.అత్యవసర సమయంలో విలువైన సాయాన్ని అందించిన శంకర్‌కు బాధిత రాములు,కుటుంబసభ్యులతోపాటు గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలపై స్పందించే నేతగా శంకర్‌ను కొనియాడుతూ, ప్రజా సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతను ప్రశంసించారు.

# ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నాలో పాల్గొన్న... డైనమిక్ లీడర్ దంతోజి నరసింహ చారి



మహేశ్వరం నియోజకవర్గం బీసీ నాయకులతో ఢిల్లీలో ధర్నా (ప్రజా గొంతుక, ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 06) స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద బుధవారం నిర్వహించిన ధర్నాలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బీసీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కందుకూరు మండల మాజీ యూత్ ప్రెసిడెంట్,డైనమిక్ లీడర్ దంతాజీ నరసింహ చారి మాట్లాడుతూ... దేశంలోనే మొదటిసారిగా మా తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ ఆదేశం మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగనన చేయించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం ఆర్డినెన్స్ తీసుకొచ్చారన్నారు. ఈ 42 శాతం రిజర్వేషన్ ని కేంద్రం ఆమోదించాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు పరిచే విధంగా చట్టం చేయాలన్నారు. డైనమిక్ లీడర్ దంతోజి నరసింహ చారి తో పాటు సీనియర్ నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# బీసీ బిల్లు సాధన కోసం చలో ఢిల్లీ కాంగ్రెస్ నేత దేప భాస్కర్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...బీసీ బిల్లు సాధన లక్ష్యంగా చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని టీపీసీసీ సభ్యులు,సీనియర్ కాంగ్రెస్ నేత దేప భాస్కర్ రెడ్డి తెలిపారు.ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం రెండు రోజులుగా కాంగ్రెస్ శ్రేణులు పోరాటం చేస్తుండగా,బుధవారం ఈ ఆందోళన రెండో రోజుకు చేరిందని దేప భాస్కర్ రెడ్డి వివరించారు.మహేశ్వరం నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఢిల్లీకి తరలి వచ్చారని పేర్కొన్నారు.బీసీ బిల్లును ఆమోదింపజేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని,ఇప్పటికే తెలంగాణ క్యాబినెట్ ఈ బిల్లును ఆమోదించిందని వివరించారు.బీసీ రిజర్వేషన్ల బిల్లుపై ప్రతిపక్షాలు మొక్కుబడి చర్యలకు పరిమితమవుతున్నాయని విమర్శించారు.చట్టబద్ధంగా బీసీ బిల్లు ఆమోదం పొందే వరకూ కాంగ్రెస్ రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం,బీజేపీ బీసీ బిల్లుపై ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీ బిల్లుపై అన్ని రాజకీయ పార్టీలు జెండాలు పక్కనబెట్టి ఒకే వేదికపైకి రావాల్సిన అవసరం ఉందని,ఇది దేశ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న విషయమని దేప భాస్కర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# కామారెడ్డి సిపిఐ భారీ ర్యాలీ. మూడో మహాసందర్బగా జెండా ఆవిష్కరణ

**కామారెడ్డి.ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్**



భారత కమ్యూనిస్టు పార్టీ. సిపిఐ కామారెడ్డి జిల్లా మూడో మహాసభ సందర్భంగా. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి భారీగా ర్యాలీగా పోలీస్ స్టేషన్ రోడ్ సుభాష్ రోడ్ మీదుగా మునురుకాపు సంఘం కు చేరడం జరిగింది అనంతరం సిపిఐ సీనియర్ నాయకులు వీఎల్ నరసింహ రెడ్డి జెండా ఆవిష్కరించడం జరిగింది అనంతరం సిపిఐ మూడవ జిల్లా మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి . కూనం నేని సాంబశివరావు గారు కొత్తగూడెం ఎమ్మెల్యే మరియు సిపిఐ జాతీయ నాయకురాలు పశ్య పద్మ గారు సిపిఐ సీనియర్ నాయకులు వీఎల్ నరసింహ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు . కంజర భూమన్న. ఈ మహా సభకు హాజరయ్యారు అనంతరం సాంబశివరావు. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను పైన నిరంతరం ఉద్యమములు చేయాలని పెరుగుతున్న ధరలను అరికట్టాలని అదేవిధంగా ప్రశ్నించే గొంతులను మావోయిస్టులను అర్బన్ నక్సలైట్లను దేశ పౌరులను చంపే హక్కు ఎవరిచ్చారని ఆయన అన్నారు నిరుపేదలకు ఉపయోగపడే చట్టాలు లేక అంబానీ ఆదానిలకు ఉపయోగపడు కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా కేంద్ర ప్రభుత్వము నరేంద్ర మోడీ ప్రభుత్వం నడుస్తుందని హిందుత్వంతో పేరుతో మైనార్టీలను దాడులు జరుగుతున్నాయని దేశంలో 90% నిరుపేదలు ఉన్న 10 శాతం ధనిక వర్గం కార్పొరేట్ శక్తులకు బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని వారన్నారు మూడు పూటలు తినడానికి ఇబ్బంది ఉన్న నిరుపేద ప్రజల కోసం నిరుపేద ప్రజల కోసం కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను 11 సంవత్సరాలు దాటుతున్న అవుతున్న ఇప్పటివరకు అమలు చేయలేదని దేశాన్ని దోచుకుని విదేశాలకు పారిపోయిన వారిని ఇప్పటికీ బిజెపి ప్రభుత్వం పట్టించుకోలేదని మతం పేరుతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నడుస్తుందని ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన హామీలను ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు రైతుబంధు పెన్షన్లు రైతు బీమా రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని పార్టీలకతీతంగా అందరికీ అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు పెరిగిన ధరలను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వము తగ్గించాలని సిఫార్సు ప్రకారం రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని రైతు చట్టాలను అమలు చేయాలని రైతులకు నాణ్యమైన ఎరువులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్ పి బాలరాజ్ దుబాస్ రాములు దేవయ్య ఈశ్వర్ నాగమణి మల్లేష్ రాజమణి గంగాధర్ రాజిరెడ్డి హైదర్ బాలరాజు శివప్రసాద్ ప్రవీణ్ విమల ఎల్ సంపత్ నరేష్ ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు సుమారుగా 300 మంది సిపిఐ కార్యకర్తలు కార్మిక సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 07 ఆగస్ట్ 2025




## స్థానిక సమరానికి సన్నద్ధం కండి

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగష్టు 06 ప్రజా గొంతుక ప్రతినిధి (గాజుల ప్రభాకర్) గొల్లపెల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో మాజీ మంత్రి ఈశ్వర్ అన్న ఆదేశాల మేరకు బీఆర్ఎస్ గ్రామ విస్తృత సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశాన్ని మండల పార్టీ అధ్యక్షుడు గోస్కుల జలంధర్ నేతృత్వంలో నిర్వహించారు. సభలో మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో వార్డు నుంచి జెడ్పీటీసీ వరకు బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలను నిర్లక్ష్యం చేస్తూ, రైతులను సమస్యల్లో ముంచుతోంది. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయినా పట్టించుకోరు, యూరియా లేదు, నీళ్లు-కరెంట్ అందుబాటులో లేదు. రైతులు పాతకాలంలా లైన్లో కూర్చొనే పరిస్థితి.ఈ సమావేశంలో బిఆర్ఎస్ గొల్లపెల్లి మండల నాయకులు, మరియు గ్రామ బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆగస్టు 7న వికలాంగుల చేయూత పెన్షన్ దారుల జిల్లా మహాసభ ను విజయవంతం చేయండి

- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయండి- గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మెస్ పి జిల్లా అధికార ప్రతినిధి ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి ఈనెల 7న హసన్పర్తి మండలం చింతగట్టులో గార్డెన్లో వికలాంగుల చేయూత పెన్షన్ దారుల పెన్షన్లను పెంచాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న జిల్లా మహాసభకు ధర్మసాగర్ మండల కేంద్రంలో అన్ని గ్రామాల నుండి వృద్ధులు వితంతువులు వికలాంగులు దివ్యాంగులు గీత చేనేత కార్మికులు అందరు కూడా పెద్ద సంఖ్యలో జనం పాల్గొని సభను విజయవంతం చేయాలని అన్నారు ఈ యొక్క జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతారని అన్నరు అందులో భాగంగా ఈరోజు ధర్మసాగర్ మండల కేంద్రంలోని తాటికాయల గ్రామంలో ఎర్ర రవీందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ గ్రామా అధ్యక్షుని ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసిన సమావేశం వారు లో మాట్లాడుతూ లికాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలలో ఒకటైన వికలాంగుల వృద్ధుల వితంతువుల ఒంటరి మహిళల చేనేత బీడీ గీత కార్మికుల పెన్షన్లు పెంచుతామని రేవంత్ రెడ్డి గారు మాట ఇవ్వడం జరిగిందని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ పెన్షన్లు తీసుకునే వారికి వికలాంగులు అయితే 4000 పెన్షన్ ఉంటే 6000 చేస్తానని వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత బీడీ గీత కార్మికులకు 2000 ఉన్న పింఛన్లు 4000 చేస్తామని నన్ను నమ్మి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని వస్తే మేము అధికారంలోకి వచ్చిన నెల నుండి పెన్షన్లు పెంచి ఇస్తామని నమ్మించి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా కూడా ఇప్పటికీ ఒక్క రూపాయి పెన్షన్ పెంచకపోగా నాలుగు నెలల పెన్షన్ ఎగ్గొట్టాడని మరియు పెన్షన్ దారులను నమ్మించి మోసం చేశాడని అన్నారు. పెన్షన్లు పెంచి ఇచ్చే వరకు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పెన్షన్ దారులందరినీ ఐక్యం చేసి పోరాటం చేస్తామని దానిలో భాగంగానే ఈనెల 13న చలో హైదరాబాద్ లక్షలాది మందితో వికలాంగుల చేయూత పెన్షన్ దారుల మహా గర్జన ఉంటుందని. దాన్ని విజయవంతం చేయడంలో భాగంగా ఈ నెల 7న హసన్పర్తి మండలంలోని చింతగట్టులో గల %మీ=% గార్డెన్లో వికలాంగుల చేయూత పెన్షన్ దారుల జిల్లా మహాసభను నిర్వహిస్తున్నామని ఆ యొక్క సభకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేసి పెన్షన్ దారులతో మాట్లాడతారని కావున హనుమకొండ జిల్లాలోని 14 మండలాల పరిధిలోని ప్రతి గ్రామం నుండి వందలాదిగా వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత బీడీ గీత కార్మికులు పెన్షన్ దారులు మరియు కండరాల క్షీణతతో పూర్తిగా మంచానికి పరిమితమైన వికలాంగులు అందరూ హసన్పర్తి చింతగట్టు గర్డెన్లో వేలాది మందితో జరుగు జిల్లా మహాసభకు ప్రతి గ్రామం నుండి విచ్చేసి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుపుట్ట ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు,సింగారపు పవన్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు,వృద్ధులు వికలాంగులు వితంతువులు బొల్లెపాక పోచయ్య, బొల్లెపాక కొమురయ్య,శివరాత్రి సారయ్య,పట్ల యాదగిరి,నల్ల రమేష్,పెసరు పోషయ్య,ఎర్ర జనార్ధన్,పట్లఎల్లయ్య,ఆమంచ రామలింగం,ఎర్ర యాదగిరి,ఎర్ర యాదయ్య,పట్ల పోచయ్య,నాగబెల్లియాదగిరి,తదితరులు పాల్గొన్నారు....



### హత్యాయత్నం కేసులో ప్రధాన నిందితుడు బొల్లం

## ఆంజనేయులు అరెస్టు రిమాండ్ కు తరలింపు ఆర్ కే పి ఎస్సై రాజశేఖర్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ రామకృష్ణాపూర్ బుధవారం గద్దె రాగడి ఏరియా తిమ్మాపూర్ గ్రామంలో ఇటీవల జరిగిన దాడి చేసిన ప్రధాన నిందితుడు బొల్లం ఆంజనేయులు (అంజి ) రామకృష్ణాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినారు ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ . తిమ్మాపూర్ గ్రామంలో గత నెలలో సంతోష్ అను వ్యక్తి పై కత్తితో, కర్రలతో దాడి చేసిన కేసులో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి గత నెలలోనే వారిని రిమాండ్ కు తరలించడమైనదనీ, అయితే అట్టి కేసులో ఇన్నీ రోజులుగా పరారిలో ఉన్నటువంటి బొల్లం అంజీ) ఆంజనేయులు బుధవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినాము అలాగే నేరప్రవర్తన కలిగి ఉన్నవారిని, గతంలో నేరాలకు పాల్పడిన వారిని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసే వారిమీద ప్రతిక్షణం పటిష్ఠమైన నిఘా ఉంచామనీ, నేరం చేసిన వారు ఎంతటివారైనా వదిలే ప్రసక్తే లేదని, అలాంటి వారందరిని గుర్తించి కేసులు నమోదు చేసి చట్టపరంగా శిక్షించడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారని ఎవరైనా ప్రజల మాన-ప్రాణాలకు నష్టం కలిగించి తద్వారా శాంతి-భద్రతలకు విఘాదం కలిగేలా ప్రవర్తిస్తే ఊరుకునేది లేదని పట్టణంలో నేరప్రవృత్తి కలిగిన వారు వెంటనే వారి యొక్క పద్ధతిలో మార్పు తెచ్చుకొని సమాజంలో మంచిగా బ్రతకాలనీ లేకపోతే అలాంటివారి పై కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన%శీ%గా శిక్షిస్తామనీ ఎస్సైరాజశేఖర్ హెచ్చరించారు.



## పోచమ్మ తల్లికివిగ్రహప్రతిష్ఠ

పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి బడంగ్‌పేట్, ఆగస్టు 6 (మన సాక్షి గొంతుక):బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ వసంత విహార్ ఫేస్-1 కాలనీలో నిర్మించిన శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం మంగళవారంనాడు భక్తిశ్రద్ధలతో జరిగింది. ఆలయంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో మహేశ్వరం ఎమ్మెల్యే పటోళ్ల సబిత ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనడం విశేష ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్, బీఎంసీ ఫోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు నిర్వహించారు. ఎమ్మెల్యేకు శాలువా, పుష్పగుచ్ఛం, జ్ఞాపికతో ఘన సత్కారం అందించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఆర్. రామ్ రెడ్డి, పెద్దభావి ఆనంద్ రెడ్డి, పెద్దభావి శ్రీనివాస్ రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, భీమిడి జంగారెడ్డి, మహేందర్, నరేందర్, గట్టు మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.ఇంకా కాలనీల అధ్యక్షులు కర్ణకోట నరేష్, అమడపురం కృష్ణ గౌడ్, ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, గిరిబాబు, యెన్నం కిష్టా రెడ్డి, వై. భీమ్ రెడ్డి, అమడపురం రాజు గౌడ్, టి. మనీ, శ్రీ హర్ష, నారీమల్ల శ్రీనివాస్, పర్వతయ్య, శ్రీనివాస్ రెడ్డి, నారా శ్రీశైలం, పవన్ కుమార్, తిరుపతయ్య, కిట్టు, శివ, రమేష్ బాబు, బాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, రామ్ రెడ్డి, తిరుమలయ్య, వెంకట్, చారి, హేమ్లా నాయక్, శేఖర్ తదితరులు హాజరయ్యారు.ఈ మహోత్సవంలో మహిళలు, భక్తులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్ణాహుతితో కార్యక్రమం ఘనంగా ముగిసింది.






## పుట్టిన రోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు పంపిణీ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం నేటిధాత్రి రిపోర్టర్ నల్లగోని వెంకటేష్ గౌడ్ కుమారుడు ప్రేమ్ కుమార్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా పోత్కపల్లి గ్రామంలోని పిఎస్ పాఠశాల లో చదివే నలభై మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా ఇలా చేయడం మంచి నిర్ణయం తీసుకున్నందుకు వారిని అభినందించారు. పాఠశాల చైర్మెన్ మమత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కళాశాల లో సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో స్థానిక పోలీస్ డిపార్ట్ మెంట్ మరియు కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యం లో సైబర్ నేరాల పై అవగాహనా సదస్సు ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ నళినిశ్రీ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా బోనకల్ మండల ఎస్ ఐ పొదిల వెంకన్న హాజరయ్యారు. ఆయన కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా తాము సైబర్ నేరానికి గురి అయ్యాయని గ్రహించిన వెంటనే 1930 కు కాల్ చేయాలని సూచించారు. అదేవిధంగా యువత మత్తు పదార్థాలకు ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని ఈవ్ టీజింగ్ కు పాల్పొడద్దని హెచ్చరించారు. క్రమశిక్షణ తో మెలగటం తల్లిదండ్రులను గురువులను గౌరవించటం లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానిని సాధించడం విద్యార్థుల కర్తవ్యంఅని సూచించారు. ఈ కార్యక్రమం లో కళాశాల సీనియర్ అధ్యాపకులు జోనాతన్ బాబు ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కళాశాల విద్యార్థులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.






## భజరంగ్‌కుజాతీయఅవార్డు

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:06 భజరంగ్ కు జాతీయ అవార్డు ఫోటో అకాడమీ ఆఫ్ ఇండియా,ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రియేటివిటీ కమిషన్ ఆధ్వర్యంలో ప్రపంచ గిరిజన ఉత్సవాలు 2025 సందర్భంగా నిర్వహించిన జాతీయ ఫోటోగ్రఫీ పోటీలలో నల్లగొండ సాక్షి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కంది భజరంగ్ ప్రసాద్ జాతీయ ఫోటోగ్రాఫి పోటీలలో ట్రైబల్ ట్రెడిషన్ ఫోటోకు ఎంపికయ్యారని పౌండర్ చైర్మన్, సెక్రటరీ టి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ అవార్డును ఈ నెల 18న విజయవాడ మహాత్మా గాంధీ రోడ్ ఎంబివికె బాలోత్సవ్ భవన్లో ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని విద్యుత్ అంతరాయం ఉంటుందని..ఏఈ చక్రపాణి మాట్లాడుతూ...నేడు అనగా 7వ తేదీ గురువారం ఫ్యాబ్సిటీ సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు కారణంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు.... ఇమామ్ గూడ, ప్రజయ్ విల్లాస్, మంఖల్, హర్షగూడ, మరియు శ్రీనగర్లలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ మహేశ్వరం చక్రపాణి తెలియజేశారు.. వినియోగదారులు సహకరించాలని కోరారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## బదిలీపై వెళ్తున్న స్టేషన్ హౌస్ ఆఫీసర్ బాలస్వామిని శాలువా సత్కారం

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి మేడిపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా సేవలందించి బదిలీపై ఘట్కేసర్ వెళ్లిన సందర్భంగా వారిని కలిసి శాలువాతో సత్కరించడం జరిగినది. మునుముందు కూడా మీరు మరింత ఉన్నత పదవులు ఉండాలని అక్కడకూడా అందరి అభిమానాలు పొందాలని మీరు ఎంతో మందికి సేవ చేయాలని కోరుకుంటున్నామని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉప్పల దయాకర్ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ధరావత్ సోమనాయక్ జాటోత్ గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



## చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయంలో ఘనంగా జయశంకర్ సార్‌జయంతి

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ యదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఆర్డీఓ శేఖర్ రెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సాగునీటి కోసం రైతుల పక్షాన బిజెపి నాయకుల ధర్నా...రాస్తారోకో.

"బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా,బొంగోని సురేష్ గౌడ్ డిమాండ్".
మద్దూరు::(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:06::

బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగోని సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో, బిజెపి పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మోకు ఉదయ్ రెడ్డి అధ్యక్షతన, సాగునీటి కోసం రైతుల పక్షాన మద్దూరు మండల గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి దీనితో సాగునీరు లేక పంట పొలాలు ఎండిపోతున్నాయని, లద్నూరు రిజర్వాయర్ నుంచి సాగునీరు సకాలంలో వదలకపోవడంతో రైతుల పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆగ్రహించిన బిజెపి పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు. సిద్దిపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో రహదారిపై బుధవారం నాడు సాగునీరు లేక పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ధర్నా.....రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా బొంగోని సురేష్ గౌడ్ మాట్లాడుతు, మద్దూరు మండల గ్రామీణ ప్రాంతాల రైతులు వర్షాలు లేక వేసిన నాట్లు ఎండిపోతున్నాయని, వ్యవసాయ భూముల్లో వేసిన మొక్కజొన్న, పత్తులు వాడిపోతుండడంతో రైతన్నల కళ్ళల్లో కన్నీటికి బదులుగా రక్తం వస్తుంటే, స్థానిక పార్లమెంట్ సభ్యులైన కిరణ్ కుమార్ రెడ్డి, మరియు ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ఏం చేస్తున్నారని, ఈ ప్రాంతం మీద సవిత ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు, సంబంధిత లద్దునూరు రిజర్వాయర్ని వెంటనే నీటితో నింపకుంటే, మద్దూరు మండల గ్రామీణ ప్రాంతాల రైతులందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమానికి స్వీకారం చుడతామని హెచ్చరించారు, ఈ రాస్తారోకో వల్ల రోడ్డుపై వాహనాలు నిలిచిపోయాయి, సుమారు గంటకు పైగా రాస్తారోకో చేసిన అనంతరం, మద్దూరు మండల ఎస్సై షేక్ మహబూబ్ మరియు పోలీస్ సిబ్బంది అక్కడకు చేరుకొని, బీజేపీ నాయకులకు నచ్చచెప్పిన వారు వినకపోవడంతో, అక్కడున్న ఎస్సై సంబంధిత మద్దూరు మండల ఎమ్మార్వో ఏ.జి రహీం కి ఫోన్ చేయడంతో అతను అక్కడికి చేరుకున్నారు. సంఘటన స్థలానికి వచ్చిన ఎమ్మార్వో మాట్లాడుతూ, మీరు కోరినట్లుగా లద్దునూరు రిజర్వాయర్ నుండి వెంటనే నీటి విడుదలకు ఏర్పాట్లు చేస్తామని, సంబంధిత అధికారులతో మాట్లాడి, వారికి హామీ ఇవ్వడం జరిగింది, తదనంతరం బిజెపి పార్టీ నాయకులు ధర్నాని విరమించుకొని తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల నాయకులు బియ్య రమేష్, ఊట్ల రామచంద్రారెడ్డి, సాయికిరణ్, యాచరేణి శ్రీకాంత్, పైసా బాలకృష్ణ, మేక సుధర్మ, చింతల చందు, అల్ల శ్రీకాంత్, మెతుకు శివారెడ్డి, అల్ల బీరయ్య, బొల్లు రాజు,బాబు,సందీప్, ఏలూరి శివ, కనకయ్య,రవి,రమేష్, మద్దూరు మండల గ్రామీణ ప్రాంత రైతులు తదితరులు పాల్గొన్నారు.









## ఆగస్టు 19 జరగబోయే సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహేశ్వరం మండల సమితి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభ ఆగస్టు 19 నుంచి 22 మహాసభ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా గోడ పత్రికను సిపిఐ మండల కార్యదర్శి పి దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర మహాసభలలో ప్రజలు,కార్మికుల సమస్యలు మరియు రాష్ట్ర అభివృద్ధి కోసం జరగవలసిన కార్యక్రమాలు, భవిష్యత్ పోరాటాలు అనేక విషయాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడానికి మహాసభ ఒక వేదికగా జరుగుతా ఉంది ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్నాటి యాదయ్య , మండల సహాయ కార్యదర్శి బ్రాహ్మచారి, మహేశ్వరం గ్రామ శాఖ కార్యదర్శి ఆర్. రమేష్, కందుకూరు మండల సహాయ కార్యదర్శి రామచంద్రయ్య, పులిమక్త గ్రామ కార్యదర్శి చంద్రయ్య ఇతరులు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు ఘన నివాళులు అర్పించిన..శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్టు 06 (ప్రజాగొంతుక) : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన జయశంకర్ సార్ మహానీయుడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర తొలి, మలిదశ ఉద్యమాల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా కొట్లాడిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, గోవింద్ చారీ, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, నటరాజ్ గుప్త, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, మాధవ హిల్స్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, శేఖర్, రమణ, శ్రీనివాస్, సుభాష్ రాథోడ్, కుటుంబరావు, నర్సింహా, సత్యనారాయణ, మహేష్ చారీ, అశోక్, మహేందర్ సింగ్, నవీన్, నరేందర్, సుధాకర్ చారీ, వెంకట్ రాములు, సుగుణరావు, మోహన్ రావు, కుమార్ మహిళలు కళ్యాణి, లక్ష్మి, ఫాతిమ తదితరులు పాల్గొన్నారు.





## వరదనీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి ఆగస్టు 06 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని డోయన్స్ కాలనీ లో ముంపు సమస్య పరిష్కారాని కై నూతనంగా చేపట్టబోయే వరద నీటి కాల్వ నిర్మాణం పనులకై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోయన్స్ కాలనీ యొక్క ఔట్ లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామని, ఔట్ లెట్ సరిగ్గా లేకపోవడంతో వర్షకాలంలో చెరువు నిండి లోతట్టు కాలనీలు ముంపుకు గురి అయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, దీనికి శాశ్వత పరిష్కారంగా ఔట్ లెట్ సమస్యను త్వరితగతిన పరిష్కరించి, వరద నీటి కాల్వ నిర్మాణం పనులు త్వరలోనే చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ అధికారులు ఈఈ శిరీష, డీఈ ఆనంద్, నాయకులు మారబోయిన రాజు యాదవ్ , ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మరియు డోయన్స్ కాలనీ వాసులు లింగారెడ్డి, నర్సింహా రెడ్డి, ప్రకాష్, రామకృష్ణ, అనంత రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## సమాచారం లేకుండా వినాయక మండపాన్ని

హైడ్రాధికారులను ,మున్సిపల్ అధికారులను కూల్చివేతను అడ్డుకున్న కాలనీవాసులుమేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధిబోడుప్పల్ 13వ డివిజన్ నందు అన్నపూర్ణ కాలనీలో గతంలోని 2012 వ సంవత్సరంలో దాతల సాయంతో వినాయక మండపాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగినది దాదాపుగా 13 సంవత్సరాల తర్వాత ఈరోజు హైడ్రా మున్సిపల్ అధికారులు వినాయక మండపాన్ని కూల్చేందుకు వచ్చిన నేపథ్యంలో కాలనీవాసులందరూ ఏకతాటిపైకి వచ్చి ధర్నా చేపట్టి ఆందోళన వ్యక్తం చేశారు .ఈ వినాయక మండపం ద్వారా వినాయక చవితి ఉత్సవాలు, నవరాత్రి ఉత్సవాలు మాత్రమే ఉపయోగిస్తున్నామని అలాంటిది 13సంవత్సరాల తర్వాత దాన్ని తొలగించాలని హైడ్రాధికారులు మున్సిపల్ అధికారులు రావడం అనేది చాలా అన్యాయమని వారు అన్నారు. దాన గళ్ళయాదగిరి మాట్లాడుతూ గతంలో గ్రామపంచాయతీ ఉన్నప్పుడు సర్పంచి ద్వారా స్థల సేకరణ చేసి కాలనీ వాళ్లందరి దాతలసహకారంతో ఈ మండపం నిర్మించుకోవడం జరిగినది. ఇప్పుడు ఒక వ్యక్తి కారణంగా అర్ధాంతరంగా మండపాన్ని కూల్చడం అనేది సరికాదని కాలనీ మహిళలందరూ వాపోతున్నారు. ఈ విషయాన్ని మీడియా మిత్రులందరూ గమనించి మండపాన్ని నిలిచే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాన గళ్ళయాదగిరి 13 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపురాములు,కాలనీ మాజీ ప్రస్తుత అధ్యక్షులు ఉపాధ్యక్షులు ,సలహాదారులు యువకులు మహిళలు తదితరులు పాల్గొనడం జరిగినది

## జయశంకర్ సార్ కు ఘనంగా నివాళులు అర్పించిన కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్టు 06 (ప్రజాగొంతుక) : స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు, తెలంగాణ స్ఫూర్తి ప్రదాత జయశంకర్ సార్ అని చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి అన్నారు. చందానగర్ హుడా కాలనిలో విశ్వ బ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి పాల్గొని జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ తెలంగాణ సాధనలో ప్రోపేసర్ జయశంకర్ సార్ కిలక పాత్ర పోషించారని ఆయన సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. 1952 నాటి నాన్-ముల్కీ ఉద్యమం నుంచి ఆయన తెలంగాణ కోసం పోరాడుతూనే ఉన్నారు.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవశ్యకతను మేధోపరంగా, ఆర్థికపరంగా, సామాజికపరంగా విశ్లేషించి, ప్రజలకు, విద్యార్థులకు ఆ విషయాన్ని అర్థమయ్యేలా చెప్పడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు..





## ఆలయ స్లాబ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్టు 06 (ప్రజాగొంతుక) : కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ బి బ్లాక్ కాలనీ, శ్రీ దక్షిణా ముఖ అభయాంజనేయ స్వామి దేవాలయానికి నూతనంగా చేపట్టబోయే స్లాబ్ నిర్మాణము పనులకు భూమి పూజ కార్యక్రమంలో బుధవారం ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గాంధీ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ దేవాలయంలో భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేయడం అభినందనియం అని, స్లాబ్ నిర్మాణము పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ఆలయ కమిటీ సభ్యులకు తెలిచేశారు. ఆలయ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయని, అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 07 ఆగస్ట్ 2025




## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి :
# కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 06 (ప్రజాగొంతుక) : మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తేలిపారు. చందానగర్ డివిజన్ పరిధిలోని వేంకటాద్రి నగర్ లో చందానగర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శశికళ  శానిటేషన్ ఎంటామాలజి అధికారులతో కలిసి కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, మన్ సున్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వర్షాకాలంలో ప్రబలే అంటు వ్యాధులు గురించి ప్రజలకు తేలుపుతు అవి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు కాలని వాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబల కుండా ప్రజలు కాలని వాసులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రోడ్లపై కాలనిలోని ఖాళీ స్థలాల్లో చేత్తను వేయకుండా స్వచ్ఛ పారిశుద్ధ్య ఆటోలలోనే చెత్తను వేయాలని ప్రజలను కోరారు. దోమల నివారణకు ఇళ్లలో చేట్ల కుండిలను వారానికి ఒకసారి శుభ్రం చేసుకోవాలని కాలని ఖాళీ ప్రదేశంలో నీరు నిల్వ ఉండకుండా చుసుకోవాలని సుచించారు.



## వెంకటేశ్వర పల్లి లో ఘనంగా
# తల్లిపాల వారోత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్ ముర్రుపాలు పుట్టిన బిడ్డకు దివ్య ఔషధం  జమ్మికుంట మండలం వెంకటేశ్వర పల్లి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను అన్నప్రసాద కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథిగా డాక్టర్ బిందు అంగన్వాడి టీచర్లు గిరవేన వసంత కడవెరుగు తిరుమల ఏఎన్ఎం రజిత  హాజరయ్యారు ఈ కార్యక్రమంలో గర్భిణీలను బాలాంతెల తల్లులను ఉద్దేశించి డాక్టర్ బిందు గారు మాట్లాడుతూ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని ముర్రుపాలు పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని రెండు సంవత్సరముల వరకు తల్లిపాలు కొనసాగించవచ్చునని పిల్లలు ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని ముర్రుపాలు తాగిన పిల్లలు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని తల్లులు సౌందర్యం పోతుందని పిల్లలకు తల్లుల పాలు ఇవ్వట్లేదని తల్లిపాలు తాగిన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తగిన పోషక ఆహారాలు చేపలు వంటి ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం గర్భిణీలను బాలింతల పిల్లలు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అంగన్వాడి కేంద్రాలలో పాలు గుడ్లు పప్పు, కుర్కురేలు బాలామృతం అధిక పోషకాలు కలిగిన ఆహార పదార్థాలను వినియోగించుకోవాలని గర్భిణీల తల్లులకు వివరించారు మహిళలు ఎక్కువగా రక్తహీనత కలుగుతుందని గర్భిణీ సమయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు



# ఓదెలలో ఘనంగా ప్రొఫెసర్

జయశంకర్ జయంతి వేడుకలు ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండల కేంద్రంలోని తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా శ్రీరాముల,శ్రీనివాస్ మాట్లాడుతూ.. విశ్వబ్రాహ్మణులంతా జయశంకర్ సార్ ఆశలను కొనసాగిస్తూ ముందుకు వెళ్లాలని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తొలి అమరుడైన శ్రీకాంత్ చారి. గత పది ఏళ్ల ప్రభుత్వంలో విశ్వబ్రాహ్మణులకు ఎలాంటి సహాయ సహకారాలు అందలేదు. విశ్వబ్రాహ్మణులు త్యాగశీలులు అని కొనియాడారు ప్రజా ప్రభుత్వంలోనైనా విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం కోశాధికారి నాగలమల్యాల లక్ష్మణాచారి, రవీంద్ర చారి,మాటూరి శంకరాచారి . జయంతి నివాళులు అర్పించిన వారిలో బోడకుంట బాలరాజు, పల్కపాటి రాజేశం, గోపతి మల్లయ్య, నాగపురి కనకయ్య, ఆసంశెట్టి కృష్ణ, హెూటల్ భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు



# విప్లవ నేత అయోధ్యకు నివాళులు

రోడ్డుప్రమాదంలో మృతి.. పార్టీకి తీరని లోటు: సీపీఐ నేతలు శంషాబాద్, ఆగస్టు 6 (ప్రజా గొంతుక):సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ అయోధ్య రోడ్డుప్రమాదంలో మృతి చెందిన సంఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని సీపీఐ నేతలు తెలిపారు. మంగళవారం శంషాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో అయోధ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పర్వతాలు మాట్లాడుతూ "అయోధ్య చిన్ననాటి నుంచే విప్లవ ఆలోచనల పట్ల,ఆకర్షితుడయ్యారు. విద్యార్థి దశ నుంచే సీపీఐ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నారు. అనేక ప్రజా పోరాటాల్లో ముందుండి నేతృత్వం వహించారు. ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఆయనను కోల్పోవడం పార్టీకి తీరని లోటు" అని పేర్కొన్నారు.జిల్లా నేత పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ "అయోధ్య ప్రజల హక్కుల కోసం ఎప్పుడూ మేయి కాళ్లతో నిలబడ్డారు. నిర్బంధాలను ఎదిరించి జైళ్లకు వెళ్లిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆయన పోరాట పటిమ యువతకు ఆదర్శంగా నిలుస్తుంది" అని అన్నారు.మండల కార్యదర్శి నర్రగిరి మాట్లాడుతూ "అయోధ్య మరణం విప్లవ ఉద్యమానికి గండికొట్టింది. ఆయనలా పనిచేయగల నేతలు బహుళమంది ఉండరని ఆయన నాయకత్వం అసాధారణమైంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్ రావు, రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య, జిల్లా నాయకులు ఎం. ప్రభు, లింగం, బుద్ధుల జంగయ్య, టి. రామకృష్ణ, పల్నాటి యాదయ్య, బాతరాజు నరసింహ, ఆర్. యాదగిరి, కె. నరసింహారెడ్డి, ఎం.ఏ. రియాజ్, కందుకూరు మండల కార్యదర్శి కె. రాజు, జిల్లా సమితి సభ్యులు స్వామి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి. క్రాంతి, నాయకులు వినోద్, శివ, తేజ, నితీష్ తదితరులు పాల్గొన్నారు.




# సంఘా భవనానికి నిధులు మంజూరు చేసిన ఎంపీ

ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండల కేంద్రం లోని మునురుకాపు సంఘానికి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర మమంత్రి బండి సంజయ్ కుమార్  ఎంపీ ల్యాండ్స్ నుంచి 5 లక్షల రూపాయలు సంఘ భవనానికి కేటాయించిన్నట్లు తెలిపారు.ప్రొసీడింగ్ లెటర్ మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో మునురుకాపు అధ్యక్షుడు ముదాం మల్లేశం కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. బొట్ల ప్రసాద్. బైరి విజయ్. గుండేటి గంగారం. నల్ల జీవన్ రెడ్డి. భూమేష్. మున్నూరు కాపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# గడపగడపకు కేంద్ర పథకాలు

బీజేపీ సంపర్క్ అభియాన్ లో కార్యక్రమంలో మండికారి బాలాజీ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సంపర్క్ అభియాన్ కార్యక్రమం ఉప్పునుంతల మండలంలో జోష్‌తో కొనసాగుతోంది. ఇందులో భాగంగా రాయిచేడు, దాసర్లపల్లి, మర్రిపల్లి గ్రామాల్లో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు బీజేపీ రాష్ట్ర నాయకుడు, ఉప్పునుంతల బీజేపీ ఇన్‌చార్జ్ మండికారి బాలాజీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు జిల్లా కార్యదర్శి సైదులు యాదవ్, అచ్చంపేట అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మైనారిటీ నాయకుడు మొహమ్మద్ అలీం, మండల ప్రధాన కార్యదర్శులు చందు, మొగిలి అంజి, ఉపాధ్యక్షుడు శివ శంకర్, ఓబీసీ నాయకులు ఇమ్మడి శ్రీనివాసులు, దుడ్డు యెల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండికారి బాలాజీ మాట్లాడుతూ "దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఈ సంపర్క్ అభియాన్ నిర్వహిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి కేంద్రం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయాన్ని సాధించేందుకు ప్రతి కార్యకర్త గ్రామంలో ప్రచారం చేయాలి," అని చెప్పారు. అలాగే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని, కేంద్ర నిధులతో జరుగుతున్న అభివృద్ధిని తమదిగా ప్రచారం చేస్తోందని మండిపడ్డారు."ఇప్పటికే ప్రజల్లో మోదీ పాలనపై విశ్వాసం ఉంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీజేపీని ప్రజలు ఆదరిస్తారని విశ్వసిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గ్రామ అధ్యక్షులు సొంట రవి, కొండల్ గౌడ్, సీనియర్ నాయకులు బాలకృష్ణ యాదవ్, శ్రీను, శివ, మధు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# జవహర్ లిఫ్ట్ శంకుస్థాపన పైలాన్ నిర్మాణ పనులను పరిశీలించిన ఏఎంసీ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర ఎర్రుపాలెం మండలాలను ఎన్ ఎస్ పి సెకండ్ జోన్ గా మార్చుటకు  630.3 కోట్ల రూపాయల నిధులతో నిర్మించ తలపెట్టిన"జవహర్ లిఫ్ట్" శంకుస్థాపన పైలాన్ నిర్మాణ పనులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావుఈనెల 10వ తారీకు మధిర మండలం వంగవీడు గ్రామం వద్ద వైరా నదిపై నిర్మించ తలపెట్టిన జవహర్ ఎత్తిపోతల పథకం శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా విచ్చేయుచున్న తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ఆర్ అండ్ బి శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి  పాల్గొననున్నారు.ఈ కార్యక్రమంలో ఈఈ రామకృష్ణ డిఈఈ నాగ బ్రమ్మయ్య మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఐలూరి సత్యనారాయణ రెడ్డి మధిర మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర్ రెడ్డి  క్లస్టర్ ఇంచార్జిలు కర్ణాటి రామారావు చిలువేరు బుచ్చి రామయ్య నిడమనూరు వంశీ యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు గ్రామ శాఖ అధ్యక్షులు ఓబులు శ్రీనివాస్ రెడ్డి మండల నాయకులు చక్రి జానీ తదితరులునాయకులు పాల్గొన్నారు..

## తెలంగాణ గురుకుల  ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్
# జరగకుండా ఇకనైనా సీఎం రేవంత్ రెడ్డి చెక్ పెట్టాలి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ గురుకుల, రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థుల జీవితాలతో తెలంగాణలోని కాంగ్రెస్ సర్కార్ చెలగాటమాడుతోంది. రాష్ట్రంలోని గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. 2024 నుంచి ఇప్పటి వరకు ఫుడ్ పాయిజన్ ఘటనల వల్ల సుమారు 50 మందికి పైగా విద్యార్థులు మరణించడం ఆందోళన కలిగించే అంశం. ఫుడ్ పాయిజన్ ఘటనపై జూలై 28, 29వ తేదీల్లో ఏకంగా జాతీయ మానవహక్కుల సంఘం బహిరంగ విచారణ జరిపి ఫిర్యాదులు స్వీకరించిందంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో మనం అర్థం చేసుకోవచ్చు.  ఇన్ని ఘటనలు జరుగుతున్నా సర్కార్‌కు కనీసం చీమ కుట్టినట్టు కూడా లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇదంతా చూస్తుంటే రాష్ట్రంలో పిల్లలకు, పేద విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారం అవసరం లేదని నిర్ణయానికి సర్కార్ వచ్చినట్టు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సర్కార్‌కు అప్పు పుట్టడం లేదని, రాష్ట్రాన్ని నడిపేందుకు డబ్బు లేదని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బలం చేకూరుస్తున్నాయి. డబ్బు లేకపోవడం వల్లే విద్యార్థులకు పంపిణీ చేసే ఆహార నాణ్యత విషయంలో సర్కార్ రాజీ పడిందనే వార్తలు చెక్కర్లు కొడుతున్నాయి. ఇది ఇలా వుంటే ఇటీవల మంచిర్యాల జిల్లాలో  నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ బీసీ రెసెడెన్షియల్ పాఠశాలలో సుమారు 100 మంది బాలికలు ఫుడ్ పాయిజనింగ్ కారణంగా అస్వస్థతకు గురయ్యారు. అంతకు ముందు జూలై 20న సంగారెడ్డి జిల్లా మోర్గి మోడల్ స్కూల్ హాస్టల్‌లో రాత్రి భోజనం తిని సుమారు 12 మంది అనారోగ్యానికి గురయ్యారు.




ఇక జూలై 14న నల్గొండ జిల్లా ఆశ్రమ గురుకుల పాఠశాలలో 40 మంది ఫుడ్ పాయిజన్ ఘటనలో ఆస్పత్రి పాలవ్వగా, వికారబాద్ జిల్లా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అన్నంలో పురుగులు వచ్చాయంటూ విద్యార్థినులు నిరసనకు దిగారు. ఒక్క జూలైలోనే ఇన్ని ఘటనలంటే మిగతా నెలల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇదంతా చూస్తుంటే ఫుడ్ పాయిజన్ ఘటనలను సర్కార్ సీరియస్‌గా తీసుకున్నట్టు కనిపించడం లేదని ప్రతిపక్షాలు నిప్పులు చెరుగుతున్నాయి. గతేడాది కుమురం భీం అసిఫాబాద్ జిల్లా వాంకిడి ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలో 60 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారిలో సీ శైలజ(16) అనే విద్యార్థిని తీవ్ర అనారోగ్యానికి గురికాగా ఆమెను హైదరాబాద్ నిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తుండగా మరణించింది. సర్కార్ చిత్తశుద్ధి ఉంటే గతేడాది ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుని ఫుడ్ పాయిజన్ ఘటనలకు చెక్ పెట్టేదని విమర్శలు గుప్పిస్తున్నాయి..ఫుడ్ పాయిజన్ ఘటనలపై సర్కార్ ఏదో మొక్కుబడిగా చర్యలు తీసుకుంటున్నట్టు కనిపిస్తోందని ఫుడ్ పాయిజన్ ఘటనలపై విచారణ కోసం పేరుకే ఫుడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటోందని. గతేడాది నవంబర్ 27న సంస్థాగత స్థాయిలో ఫుడ్ సేఫ్టీ కమిటీలు, జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని సర్కార్ ఆదేశాలు జారీ చేసింది కదా మరి ఘటనలు ఇంకా తగ్గు ముఖం పట్టడం లేదని రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ ఘటనలకు చెక్ పెట్టేలా చర్యలకు తీసుకోవాలిఇక రోడ్లు బాగా లేకున్నా, పాలన బాగా లేకున్నా, అసలు మౌలిక సదుపాయాలు లేకున్నా ఎలాగోలా బతికగలం. కానీ విద్య కోసం వచ్చి ఇలా విద్యాలయాల్లోనే ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగి మా పిల్లలు మరణించే రాష్ట్రంలో మేము ఉండలేమంటూ విద్యార్థులు తల్లిదండ్రులు కన్నీళ్లు పెడుతున్నారు. మరిన్ని ప్రాణాలు పోక ముందే సర్కార్ మేల్కొని ఫుడ్ పాయిజన్ ఘటనలకు చెక్ పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డిని వేడుకుంటున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రావిర్యాల చెరువు సుందరీకరణ పనులను పర్యవేక్షించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రావిర్యాల చెరువు కట్టపై జరుగుతున్న సుందరీకరణ పనులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ ౧ "పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ లేకుండా, వేగంగా పనులను పూర్తి చేసి చెరువును ప్రజలకు అందుబాటులోకి తేవాలి. ఈ అభివృద్ధి కార్యక్రమాలు భావితరాలకు గుర్తుండిపోయే విధంగా ఉండాలి," అని ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు, నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల ఏర్పాట్లను సమీక్షించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిరియాల గ్రామంలో జరుగుతున్న శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఏర్పాట్లను లిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి వ్యక్తిగతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ౧ "బోనాల సందర్భంగా వేలాదిగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జల, విద్యుత్, రవాణా, శుభ్రత, ఇతర మౌలిక సదుపాయాలు సమర్థంగా అందుబాటులో ఉండేలా అధికార యంత్రాంగం పని చేయాలి," అని స్పష్టం చేశారు. ఈ సమీక్ష కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# సేఫ్టీ మోకుల కిట్లు అందజేసిన నాగపురి రవి గౌడ్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి వద్ద గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నాగపురి రవి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేఫ్టీ మోకుల ట్రైనింగ్ నిర్వహించి ట్రైనింగ్ తీసుకున్న వారికి సేఫ్టీ మోకుల కిట్లు అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి, మరియు ట్రైనర్స్ జాగిరి అంజి గౌడ్, వెంకటేష్ గౌడ్, గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# తల్లిపాలే ఆరోగ్య బాట

నర్సప్పగూడలో అవగాహన కలిగించిన వైద్య నిపుణులు నందిగామ, ఆగస్టు 6 (ప్రజా గొంతుక)శిశువుల ఆరోగ్యం, తల్లుల భద్రత కోసం తల్లిపాలు అత్యంత కీలకమని వైద్య నిపుణులు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని నర్సప్పగూడ గ్రామంలో బుధవారం జరిగిన తల్లిపాలు వారోత్సవం సందర్భంగా ఈ విషయమై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఐసీడీఎస్ అంగన్వాడీ వారి ఆధ్వర్యంలో, జిమ్స్ హోమియోపతిక్ మెడికల్ కళాశాల, ఆసుపత్రి ఎన్ఎస్ఎస్ విభాగం భాగస్వామ్యంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిమ్స్ వైద్యులు మాట్లాడుతూ "తల్లిపాలు శిశువుకు మొదటి ఆహారం మాత్రమే కాదు, మొదటి మందులా పనిచేస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచి, చిన్నపిల్లల ఎదుగుదలకు సహాయపడతాయి. తల్లిపాలు తాగే బిడ్డలు మానసిక, శారీరకంగా బలంగా పెరుగుతారు," అని వివరించారు."పాలిచ్చే తల్లులకు రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం తక్కువగా ఉంటుందని పరిశోధనలు స్పష్టంగా చూపించాయి. బిడ్డకు జననానంతరం మొదటి ఆరు నెలల వరకూ తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. ఈ అలవాటు భవిష్యత్తులో ఆరోగ్యంగా ఎదిగే పిల్లలకు బలమైన పునాది అవుతుంది" అని వైద్యులు వివరించారు. చైల్డ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం సూపర్వైజర్ మాట్లాడుతూ "ఆరు నెలల తరువాత పిల్లలకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం మొదలు పెట్టాలి. అయితే తల్లిపాల ప్రాముఖ్యత ఎప్పటికీ తగ్గదు. ఇది శిశువుకు జన్మతోపాటు లభించిన హక్కు" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. విరాజ్ కుమార్, రమ్య కృష్ణ, రోజా, భవ్య శిఖ, అంగన్వాడీ టీచర్ శోభారాణి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రేణుక, ఆశావర్కర్లు ఎం. లక్ష్మి, బి. లక్ష్మి, స్థానిక గర్భిణులు, తల్లులు పాల్గొన్నారు.




# జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం. కామారెడ్డి




ఆగస్టు 11న. జాతీయ నూలి పురుగుల. దినోత్సవం. జరపాలి కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం..కామారెడ్డి.. ఈరోజు కామారెడ్డి జిల్లాలో గౌరవనీయులు అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ గారు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో జాతీయ నూలి పురుగుల నివారణ దినోత్సవ సమావేశము ను జిల్లా అధికారులతో నిర్వహించడం జరిగింది. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ%శీ% 2025 సంవత్సరంకుగాను ఈ నెల ఆగస్టు 11వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఇట్టి జాతీయ నులిపురుగుల దినోత్సవం నాడు అనగా ఆగస్టు 11వ తేదీన కామారెడ్డి జిల్లాలోని 1 నుంచి 19 సంవత్సరాలు గల పిల్లలు అందరూ ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని మరియు వారి తల్లిదండ్రులు 1 నుంచి 19 సంవత్సరాలు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించేలా చర్యలు తీసుకోవాలని, నులిపురుగుల వల్ల వచ్చే వ్యాధుల పట్ల ప్రజలలో అవగాహన పెంచాలని ఇట్టి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. కామారెడ్డి జిల్లాలో గౌరవనీయులు అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ గారు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో జాతీయ నూలి పురుగుల నివారణ దినోత్సవ సమావేశము ను జిల్లా అధికారులతో నిర్వహించడం జరిగింది. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ%శీ% 2025 సంవత్సరంకుగాను ఈ నెల ఆగస్టు 11వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఇట్టి జాతీయ నులిపురుగుల దినోత్సవం నాడు అనగా ఆగస్టు 11వ తేదీన కామారెడ్డి జిల్లాలోని 1 నుంచి 19 సంవత్సరాలు గల పిల్లలు అందరూ ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని మరియు వారి తల్లిదండ్రులు 1 నుంచి 19 సంవత్సరాలు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించేలా చర్యలు తీసుకోవాలని, నులిపురుగుల వల్ల వచ్చే వ్యాధుల పట్ల ప్రజలలో అవగాహన పెంచాలని ఇట్టి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధికారులకు సూచించారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు...




ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ విదేశాల్లో తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీదాకా, ఢిల్లీ నుంచి అమెరికా దాకా వ్యాప్తిచేయడంలో ఆయన పాత్ర మరవలేనిదన్నారు. విద్యార్థి దశ నుంచే తెలం'గానం'ఆచార్య జయశంకర్ విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతోన్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని ఆయన అన్నారు. 1952 నాన్ ముల్కీ ఉద్యమంలోకి ఆనాటి నుంచి సమరశీల పాత్రను పోషించారన్నారు. విశాలాంధ్ర ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ మొదటి ఎస్సార్సీ కమిషన్ ముందు హాజరై తెలంగాణ వాణిని బలంగా వినిపించిన మేధావి కొత్తపల్లి జయశంకర్ అని, అధ్యాపకునిగా, పరిశోధకుడిగా ఆయన ఏం చేసినా తెలంగాణ కోణంలోనే నిత్యం ఆలోచించి ఆచరించే మహనీయుడు జయంశకర్ అన్నారు. తెలంగాణ డిమాండ్‌ను 1969 నుంచి సునిశితంగా అధ్యయనం చేస్తూ, విశ్లేషిస్తూ ప్రతీరోజూ రచనలు చేసారన్నారు. తెలంగాణలోని ప్రతీపల్లె ఆయన మాటతో పోరాట గుత్ప అందుకున్నదని, ఆయన తిరగని ప్రాంతం లేదు. తెలంగాణ విషయంలో ఆయన చెప్పని సత్యం లేదు. జాతీయ, అంతర్జాతీయ వేదికలమీద, విశ్వవిద్యాలయాల పరిశోధనా సంస్థల సభలో, సమావేశాల్లో తెలంగాణ రణన్నినాదాన్ని వినింపించిన పోరాట శీలి ప్రొఫెసర్ జయశంకర్ అని కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఆయన చూపిన అడుగుజాడల్లో నేటి యువత నడవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ లు భాస్కర్, వాణి, శ్రీనివాస్, ఏఈ వికాస్, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్ లతో పాటు వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



# ధర్మకర్తగా నియమితులైన నాగపురి రవి గౌడ్ కి సన్మానం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రంలోని గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తగా నియమితులైన నాగపురి రవి గౌడ్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగిరి అంజి గౌడ్, వెంకటేష్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.




## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకి "ఎన్.ఆర్.ఐ" నాగంపల్లి అశోక్ ఆపన్న హస్తం.

మద్దూరు::(ప్రజాగొంతుక. ప్రతినిది. బాలకృష్ణ) ఆగస్ట్:06::సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, స్కూల్ అసిస్టెంట్ తెలుగు పండిత్ శ్రీమతి ఎం రజిత కి బంధువైనటువంటి, జనగామ జిల్లా, దేవరుప్పల మండలం, రామచంద్రపురం గ్రామ వాస్తవ్యులైన, నాగంపల్లి అశోక్ "ఎన్.ఆర్.ఐ", తో పాఠశాలలో లైబ్రరీ పుస్తకాల విషయంపై రజిత వారి దృష్టికి తీసుకువెళ్లగా, వారి అభ్యర్థన మేరకు అడగగానే సహృదయంతో బుధవారం నాడు 30 వేల రూపాయల విరాళాన్ని అట్టి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ. అడగగానే కాదనకుండా విరాళాన్ని పాఠశాలకు అందజేసినందుకు సంతోషంగా ఉందని వారి మనోభావన వ్యక్తం చేశారు. అదేవిధంగా నాగంపల్లి అశోక్ ఎన్.ఆర్.ఐ కి మరియు రజిత కి ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం చంద్రశేఖర్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 07 ఆగస్ట్ 2025

# బెల్ట్ షాపులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

పిడిఎస్యుఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్




జమ్మికుంట, ఇల్లంతకుంట, వీణవంక మండలాల్లోని వైన్ షాపుల నుంచి యథేచ్ఛగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా అవుతోందని, దీనిపై ఎక్సైజ్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా, పీడీఎస్‌యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ డిమాండ్ చేశారు. ఎక్సైజ్ సీఐకి వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అధిక ధరలు, నాణ్యతలేని ఆహారం అంగిడి కుమార్ మాట్లాడుతూ... బిర్యానీ సెంటర్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, హోటళ్ళలో గంటల తరబడి మద్యం మద్యం సేవిస్తూ అమ్మకాలు జరుగుతున్నాయని దీనివల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బెల్ట్ షాపులలో అధిక ధరలకు మద్యం అమ్ముతూ ప్రజల జేబులకు చిల్లు పెడుతున్నారని, అంతేకాకుండా నాణ్యతలేని తినుబండారాలు అమ్మి ప్రజల ఆరోగ్యాన్ని పాడు చేస్తున్నారని ఆరోపించారు.వైన్ షాపుల లైసెన్స్‌లు రద్దు చేయాలి బెల్ట్ షాపులను నడుపుతున్న వైన్ షాపుల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, వారి లైసెన్సులను తక్షణమే రద్దు చేయాలని ఆయన ఎక్సైజ్ శాఖను డిమాండ్ చేశారు. బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్న వైన్ షాపుల యజమానులపైనా, వాటి నిర్వాహకులపైనా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జగన్ తదితరులు పాల్గొన్నారు. బెల్ట్ షాపుల దందాపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని అంగిడి కుమార్ హెచ్చరించారు.

# ప్రొటోకాల్ పాఠాలు చెప్పే అర్హత సబితాకేనా?

కప్పాటి పాండురంగారెడ్డి తీవ్ర వ్యాఖ్యలు ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో.. పాండు రంగారెడ్డి మాట్లాడుతూ...ప్రొటోకాల్ పాటించలేదంటూ సబితా ఇంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత కప్పాటి పాండురంగారెడ్డి తీవ్రంగా స్పందించారు. 2018లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచి,తర్వాత అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలో చేరి మంత్రిగా పదవి స్వీకరించిన వ్యక్తి సబితానే కాదా? అని ప్రశ్నించారు. మీ పాలనలోనే ఎన్నో అధికార కార్యక్రమాలను పార్టీ కార్యక్రమాలుగా మలచిన చరిత్ర మీకుంది. మీరుపేట, జిల్లెలగూడ చెరువుల ట్రంక్ లైన్ శంకుస్థాపన కార్యక్రమం దానికి ఉదాహరణ. ఆ రోజు అది ప్రభుత్వ కార్యక్రమమా? లేక మీ కుటుంబ వేడుకా అన్నట్టు నడిచింది. స్టేజీ మీద అధికార హోదా లేని మీ కుమారుడు కార్తీక్ రెడ్డి ఎలా కూర్చున్నాడు? పక్కన కేటీఆర్,మరోవైపు మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి,మాజీ ఎంపిపి తీగల విక్రమ్ రెడ్డి చేత వోట్ ఆఫ్ థ్యాంక్స్ చెప్పించడం ఏమిటి? అంటూ నిలదీశారు. అంతేగాక,సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రభుత్వ ఆస్తి అయినప్పటికీ,దానిని పూర్తిగా పార్టీ కార్యాలయంలా ఉపయోగించడం, ఇతర పార్టీల నేతలకు అక్కడికి అడుగు పెట్టే అవకాశం లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పాత వైఖరులు మరిచి,ఇప్పుడు ప్రొటోకాల్ పాటించలేదని ఆరోపించడం ప్రజలను మోసం చేయడమే. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. రాజకీయ నాటకాలు కాకుండా ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలి, అంటూ కప్పాటి పాండురంగారెడ్డి హితవు పలికారు.



# భాషను మార్చుకోవాలని రాజగోపాల్ రెడ్డి ఇతవు.

మంత్రి పదవి పై కాంగ్రెస్ హైకమాండ్ మాట ఇచ్చింది .(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మునుగోడు తెలంగాణ కాంగ్రెస్ లో లుకలుకలు తీరా స్థాయికి చేరాయి. హస్తం పార్టీలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం సాధారణ మే, తాజాగా ఇవే వేరే లెవల్ కు చేరుకున్నాయి. ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి పైవిమర్శలు గుప్పించే వారు ఎక్కువైపో యారు. మంత్రి పదవి రాకపోవడంతో పర్సంటేజ్ లో ఉన్న రాజగోపాల్ రెడ్డి ఈ విషయంలో ముందున్నారు .ఇటీవల డిజిటల్ మీడియాపై సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలను మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఖండించిన విషయం తెలిసింది. ఇవాళ మరోసారి రేవంత్ రెడ్డి పై తీవ్ర విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి తన భాషను వవభావాలను మార్చుకోవాలని సూటిగా చెప్పారు. గంటలు గంటలు మాట్లాడుకోవడం మానుకోవాలని పని పై శ్రద్ధ పెట్టాలని రాజగోపాల్ రెడ్డి కోరారు. ప్రతిపక్షాలనుతిట్టుకోవడం మానుకొని ప్రభుత్వం ఏం చేస్తుందో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ఏంటో ప్రజలకు వివరించాలని సూచించారు. కోమటిరెడ్డి సింహాద్రి కాంట్రాక్టర్లు తెలంగాణను దోచుకుంటున్నారని వారిని నివారించాలన్నారు. అలాగే మంత్రి పదవి విషయంలో తనకు కాంగ్రెస్ హైకమాండ్ మాట ఇచ్చిందనితెలిపారు. అందరు కలిసి పనిచేస్తేనే తెలంగాణలో కాంగ్రెస్ అధికారులకు వచ్చిందన్నారు .ఇంకో మూడున్నర ఏండ్లు రేవంత్ రెడ్డి సీఎం అని ఆ తర్వాత ఎవరన్నది ప్రజల నిర్ణయిస్తారని కోమటిరెడ్డి కుండబద్దలు కొట్టారు.



# రైతుల దగ్గర లంచం తీసుకున్న బోనకల్ మండల సర్వేయర్

ప్రజా గొంతుక న్యూస్ మధిర/ ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గాదే శేషారెడ్డి అనే రైతు బోనకల్ తాసిల్దార్ ఆఫీస్ నందు మండల సర్వేయర్ ని కలిసేందుకు వచ్చిన రైతు,ఈ క్రమంలో సర్వేయర్ ఆఫీసుకు రాలేదని తెలిసింది. ఈలోగా మండల విలేకరులు అక్కడకు రావడం జరిగింది. ఆ యొక్క రైతు తన యొక్క బాధను విలేకరులకు తెలియజేశారు. గత 5 నెలల క్రితం తన భూమిని సర్వే చేసేందుకు దరఖాస్తు చేసుకోగా సర్వేయరుచలానా కట్టమని చెప్పగా చలానా కట్టి సర్వేర్ కిఇవ్వడం జరిగిందని తెలియజేశారు. చలానా ఇచ్చిన తర్వాత మీ యొక్క భూమి సర్వే చేయాలంటే నాకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశాడని తెలియజేశారు 10000 రూపాయల్లో 2000 రూపాయలు ముందుగా ఇవ్వడం జరిగిందని మిగతా ఎనిమిది వేల రూపాయలు సర్వే చేసిన తర్వాత ఇస్తామని చెప్పినాము అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నిసార్లు ఫోన్ చేసిన గాని స్పందించట్లేదు ఈ విషయమై మండల తాసిల్దారు కి ఆర్డీవో గారికి జిల్లా కలెక్టర్ కి అతనిపై ఫిర్యాదు చేసిన గాని ఏమాత్రం లెక్కచేయక నా యొక్క ఫోన్ కాల్స్ కూడా స్పందించడం లేదు నేనే కాక ఎల్ గోవిందపురం గ్రామానికి చెందిన కొంతమంది రైతులుఎకరానికి 18000 చొప్పున తీసుకున్నాడని వారు నాకు చెప్పడం జరిగింది. ఇలా లంచం తీసుకొని అనేక ఇబ్బందులుపెడుతున్న మండల సర్వేయర్ పై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్న రైతులు

# ములకలపల్లి మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్





ప్రజా గొంతుక ఆగస్టు 6 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి ములకలపల్లి మండలం మంగపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ బుధవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మంగపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రం,ప్రాథమిక పాఠశాల మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర సేవల గురించి అంగన్వాడీ టీచర్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్నటువంటి గుడ్లను మరియు ఇతర ఆహార పదార్ధం నిల్వలను పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ టీచర్ ను సి హెచ్ ఆర్ క్రింద పిల్లలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు. గర్భిణి స్త్రీలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలలో రక్తహీనత లేకుండా చూడాలని,వైద్య సిబ్బంది ద్వారా గర్భిణీలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని,గర్భిణీలు,పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు ఇప్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ లేకపోవడం వలన కోతులు మరియు పాముల వల్ల ఇబ్బందులకు గురి అవుతున్నామని కలెక్టర్ దృష్టికి అంగన్వాడీ సిబ్బంది తీసుకురాగా,వెంటనే స్పందించిన కలెక్టర్ మట్టి ఇటుకలతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంగపేట ప్రాథమిక పాఠశాలో విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి,విద్యార్థుల పుస్తక పఠనం మరియు చేతిరాతను కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను కలెక్టర్ మెనూ ప్రకారం ఉన్నాయా లేదా అని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదిలలో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి ముచ్చటించారు. విద్యార్థుల విద్యాసామర్థ్యంపై పలు ప్రశ్నలు వేసి బోర్డు పై రాయించి విద్యార్థుల సామర్థ్యాన్ని మరియు వారి యొక్క చేతిరాతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు మరియు పెన్నులు బహుకరించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థుల ఆరోగ్యం,చదువు అత్యంత ప్రాధాన్యమైనవని అన్నారు. అదేవిధంగా పాఠశాల వసతులు,భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు. రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని,విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు కింద కూర్చొని ఉండటాన్ని గమనించి పాఠశాలకు త్వరలో అవసరమైన బెంచీలు ఏర్పాటు చేస్తామన్నారు. మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల హాజరు,ఓపీ,రిజిస్ట్రేషన్ కౌంటర్,ల్యాబ్,ఇన్ పేషంట్ వార్డు,వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. ఔషధ నిల్వలు రిజిస్టర్ను కలెక్టర్ పరిశీలించారు. ఔట్ పేషెంట్ విభాగంలో రోగులను ఉద్దేశించి డాక్టర్లతో కలెక్టర్ మాట్లాడుతూ. ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని,ఆస్పత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ గన్యా నాయక్,ప్రధానోపాధ్యాయు రాలు కోటమ్మ,అంగన్వాడి టీచర్ సుజాత మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమానికి ఆద్యుడు మరియు సిద్ధాంతకర్త

# ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్

తహశీల్దార్ నాగార్జున రెడ్డి,ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి సందర్భంగా తహశీల్దార్ నాగార్జున రెడ్డి,ఆర్ ఐ గాలి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ మట్టయ్య లతో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ1969 తెలంగాణ ఉద్యమం నుండి,అనేక ఆందోళనలు, నిరసనలలో ఆయన పాల్గొన్నారని, తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఆయన నిరంతరం పోరాడారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన అన్ని ప్రయత్నాలలో ఆయన చేసిన కృషిని ఎప్పటికీ మరువలేమన్నారు తెలంగాణ ఉద్యమానికి ఆద్యుడు మరియు సిద్ధాంతకర్తగా ఆయన ను భావిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మేకపోతుల శ్రీనివాస్, వీరబాబు, విజయలక్ష్మి, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ నిషేధిత గుట్కా మరియు అంబర్ ప్యాకెట్ల పట్టివేత

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఆగస్టు 6 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ప్రగతి సింగారం గ్రామంలో శాయంపేట ఎస్సై తన సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు ప్రగతి సింగారం గ్రామానికి చెందిన దూలం జైపాల్ తన కిరాణం షాపులో ప్రభుత్వం గుట్కా మరియు టొబాకో అంబర్ ప్యాకెట్లు ఉండగా ఎస్సై పరమేశ్వర్ టొబాకో, గుట్కా అంబర్ ప్యాకెట్లను సీజ్ చేసి జైపాల్ పై కేసు నమోదు చేశారు టొబాకో గుట్కా ప్యాకెట్లు విలువ సుమారు 6,513 రూ. ఉంటుందని తెలిపారు సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో కిరాణం షాపు యజమానులు ప్రభుత్వ నిషేధిత టొబాకో గాని గుట్కా ,అంబర్ ప్యాకెట్లు నమ్మినచో కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సిద్ధాంతాలను పాటించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:




ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సిద్ధాంతాలను పాటిస్తూ ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరూ నడుచుకోవాలని దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణి అన్నారు. బుధవారం దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆమె అధ్యక్షతన నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వెనకబాటు తనాన్ని ప్రజలకు వివరిస్తూ నీళ్లు, నిధులు, నియామకాల గురించి పోరాడిన విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. జయశంకర్ అందించిన అభివృద్ధి పలాలను అందరూ అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. మరో సీనియర్ అధ్యాపకులు కెపిడి వరరాజు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ప్రొఫెసర్ జయశంకర్ సిద్ధాంతాలను పాటిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో చేరుకోవాలని తెలియజేశారు. మరో సీనియర్ అధ్యాపకులు పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ గారు తెలంగాణ కోసం పాటుపడిన విధానాన్ని తెలియజేశారు. మరో అధ్యాపకులు మస్తాన్ బాబు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ జీవిత చరిత్రను విద్యార్థులకు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మల్లెల శ్రీనివాసరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ప్రభుత్వ వైద్యం పై ప్రజలలో నమ్మకం

## కలిగించాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

–

సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ కార్యాచరణ– ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఓపి సేవలు నిర్విరామంగా జరగాలి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ప్రభుత్వ వైద్యం పై ప్రజలలో నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. టీబీ ముక్త్ భారత్, సీజనల్ వ్యాధుల నియంత్రణ అంశాలపై చర్చించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ పరిధిలో లక్ష్యాలను నిర్దేశించుకొని లక్షణాలు గల ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షల నిర్వహించాలని అన్నారు. ప్రతి ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పక్కాగా జరగాలని అన్నారు. మనం తక్కువ ఇండ్లు కవర్ చేసినా నాణ్యతతో చేయాలని, నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని అన్నారు. సీజనల్ వ్యాధులు నియంత్రణ కోసం అవసరమైన చర్యలు పటిష్టంగా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషంట్ వచ్చే రోగులకు వ్యాధి లక్షణాలు ఉంటే తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మన జిల్లాలో ఎక్కడ డెంగ్యూ, మల్లేరియా కేసు వచ్చినా పరిసర ప్రాంతాల్లోని 50 ఇండ్లకు ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. 102 వాహనాల ద్వారా గర్భిణీ మహిళలకు సకాలంలో చెక్ అప్ జరిగేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న యంత్రాల మరమ్మత్తులు ఆగస్టు నెలాఖరు వరకు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆగస్టు 11న జరిగే నులి పురుగుల నివారణ మందుల పంపిణీ కట్టుదిట్టంగా జరగాలని, 19 సంవత్సరాల వయసు లోపు పిల్లలకు మందులు పంపిణీ చేయాలని, ఆ రోజు మిస్ అయిన పిల్లలకు ఆగస్టు 18న తప్పనిసరిగా మందు అందేలా చూడాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో అధికంగా సీజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మొదటి కాన్పు మహిళలకు మొదటి నుంచి సాధారణ ప్రసవాలు వైపు ప్రోత్సాహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అధికంగా జరిగేలా చూడాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సబ్ సెంటర్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో ఎక్కువ గా ఆరోగ్య శ్రీ ఆపరేషన్ లు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సమయపాలన పాటించాలని, ఔట్ పేషెంట్ సేవలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట తప్పని సరిగా జరగాలని అన్నారు. జనరల్ మెడిసిన్ విభాగంలో పని తీరు మెరుగ్గా ఉండాలని అన్నారు. రోగులు, కుటుంబ సభ్యులతో వైద్యులు , సిబ్బంది మర్యాదతో ప్రవర్తించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పని తీరు చాలా బాగుందని, ఇంకా మెరుగైన సేవలు అందించే సామర్థ్యం మన దగ్గర ఉందని ఆ దిశగా అధికారులు పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









# బీసీల డిమాండ్లపై కేంద్రం స్పందించాలి

రిజర్వేషన్ బిల్లులు ఆమోదించకపోతే చరిత్ర మాఫ్ చేయదు: పల్నాటి యాదయ్యశంషాబాద్, ఆగస్టు 6(ప్రజా గొంతుక):బీసీల రిజర్వేషన్ బిల్లులు కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోవడాన్ని తీవ్రంగా ఖండించిన బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య %-% "మోడీ నేతృత్వంలోని కేంద్రం మొద్దు నిద్ర విడనడాలి. బీసీల డిమాండ్లను ఆమోదించాలి" అంటూ హితవు పలికారు.బుధవారం శంషాబాద్‌లో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి సమావేశంలో ఆయన మాట్లాడుతూ "తెలంగాణ అసెంబ్లీలో బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదించి, గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపిన నెలలవుతున్నా, కేంద్రం స్పందించకపోవడం బాధాకరం. బీసీ ప్రధానమంత్రిని అని చెప్పుకునే మోడీగారు బీసీల డిమాండ్ల పట్ల ఈ నిర్లక్ష్య ధోరణి ఎందుకు?" అని ప్రశ్నించారు.అంతేగాక,"తెలంగాణ బీజేపీ శాసనసభ, మండలిలో బిల్లుకు మద్దతిచ్చి, అదే బిల్లును కేంద్రంలో వ్యతిరేకించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనం" అని యాదయ్య విమర్శించారు."బీసీనే సీఎంగా చేస్తామని హామీ ఇచ్చిన బీజేపీ... స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెంపు విషయంలో నాటకాలు ఆడుతోంది. దీంతో వారి బీసీ వ్యతిరేక ముసుగు గీక్కబడింది," అని వ్యాఖ్యానించారు."తెలంగాణ నుంచి మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ అరవింద్ లాంటి నేతలు రిజర్వేషన్ బిల్లులను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్పించేలా ప్రయత్నించకపోతే... చరిత్రలో బీసీ ద్రోహులుగా మిగిలిపోతారు" అని హెచ్చరించారు.ఇండియా కూటమిలోని ఎంపీలు బీసీ డిమాండ్లపై కేంద్రంపై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు ఎం. ప్రభు, లింగం, బాతరాజు నర్సింహ, ఎం. నరేందర్, ఆర్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ఆకస్మిఖ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 6 ప్రజా గొంతుక ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. బుధవారం రోజున జగిత్యాల జిల్లా పెగడపల్లి.మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తనిఖీ చేసి పరిశీలించి. పాఠశాల విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యత మైన విద్యను అందించాలి. విద్యార్థులతో కలిసి కూర్చొని విద్యా బోధనను పరిశీలించిన జిల్లా కలెక్టర్. విద్యార్థులకు సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. పాఠశాలలో ఆవరణంలో పరిసరాల పరిశుభ్రత పాటించాలి ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యతమైన భోజనాన్ని అందించాలి. మోడల్ స్కూల్ పాఠశాల ఆవరణంలో చుట్టుపక్కల పిచ్చి గడ్డి మొక్కలు ముళ్ళ చెట్లు తొలగించాలని, శుభ్రంగా ఉంచాలని అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని గ్యాస్ పొయ్యి మీదనే చేయాలని వంట సరుకులను నాణ్యతంగా ఉండేలా చూడాలి ప్రిన్సిపాల్ కు సూచించారు. అదేవిధంగా కిచెన్ గార్డెన్ వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ కు ఆదేశాలు జారీ చేశారు . పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించే విధి విధానంను విద్యార్థులతో క్లాస్ రూమ్ లో కలిసి కూర్చొని పరిశీలన చేశారు.అదేవిధంగా కిచెన్ గార్డెన్ లో కూరగాయల మొక్కలు ఏర్పాటు చేసుకోవాలని ఉపాధ్యాయులకు సమయపాలన పాటించాలి సూచించారు. జిల్లా కలెక్టర్ గారి పరిశీలన తర్వాత వెనువెంటనే జిల్లా విద్యాధికారి అక్కడి టీచింగ్ స్టాఫ్ అందరితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి బోధనలో గాని, పాఠశాల రెడి నెస్ లో గాని పిల్లల సౌకర్యాల ఏర్పాట్లు గాని ఎట్టి పొరపాటు లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని వారందరికీ కలెక్టర్ గారి సూచనలు తప్పకుండా పాటించాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, డి ఈ ఓ రామ్,ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ రవీందర్, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష









– ఆసుపత్రి డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేయడానికి వీలు లేదు ప్రజా గుంతక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లోని ప్రతి వార్డు, ఆపరేషన్ థియేటర్, ల్యాబ్ లను కలెక్టర్ పరిశీలించారు.ఔట్ పేషెంట్ విభాగంలో ఉదయం 9.30 తర్వాత ఆరుగురు వైద్యులు ఆలస్యంగా రావడం గమనించి ఇలాంటివి పునారవృతం కాకుండా ఉండాలని మరియు అవసరం అయితే క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని మెడికల్ సూపరింటెండెంట్ మరియు ఆర్. ఎం.ఓ లను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఔట్ పేషెంట్ సేవలు ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాలని, ఆసుపత్రి వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్యుల హాజరు పై సరైన పర్యవేక్షణ ఉండాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం అమలులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత పెంచుకోవాలని, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రీమియం రేంజ్ లో సేవలు మరియు పారిశుధ్య సేవలు కూడా ఉండాలని, దీనికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని అన్నారు. ప్రభుత్వ వైద్యులు డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అదే విదంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేసే సిబ్బంది పేషెంట్లతో మర్యాద పూర్వకంగా ఉండాలని ఆదేశించారు.ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ఆయూష్ ఆసుపత్రి విభాగం పరిశీలించిన కలెక్టర్ రోగులతో అందుతున్న వైద్య సేవలు గురించి చర్చించారు. ఆయూష్ ఆసుపత్రిలో నెల రోజులకు అవసరమైన మందులు కొనుగోలు చేసి అందుబాటులో పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో తెలంగాణ సిద్ధాంతకర్త,ప్రొఫెసర్ జయశంకర్ ఆచార్య జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆకాంక్ష నెరవేరడానికి కారణమైన వ్యక్తి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం.

మద్దూరు::(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:06::సిద్దిపేట జిల్లా, మద్దూరు మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు 1984..85, 10వ తరగతి బ్యాచ్, పూర్వ విద్యార్థులు అందరూ కలిసికట్టుగా పోగు చేసిన 25వేల రూపాయలను పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సహాయంగా ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ కి అందజేయడం జరిగింది. పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం అందజేయడం అనేది అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు ఎం చంద్రశేఖర్ అన్నారు. అందుకుగాను ఉపాధ్యాయ బృందం వారికి ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బూరుగు నరసింహులు, సత్యనారాయణ,కనకయ్య, ఉప్పల ప్రభాకర్, గోరంతల శ్రీనివాస్, మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# టిపిటిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో తిరుమలేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత




ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు 06) సూర్యాపేట: పట్టణంలో వివిధ కళాశాలలో అధ్యాపకునిగా, ప్రైవేట్ పాఠశాలలో ఫిజిక్స్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పిండి తిరుమలేష్ ఈ నెల 1వ తారీఖున గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడంతో ఆయన కుటుంబానికి ఆర్థికంగా సహాయపడేందుకు సూర్యాపేటలోని అనేక ప్రైవేట్ ఉపాధ్యాయులు తమ తోచిన సహకారం అందించారు. ఈ బుధవారం ఆ సహాయాన్ని తిరుమలేష్ కుటుంబానికి టిపిటిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు జె. నరసింహారావు మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్స్ కి హెల్త్ కార్డ్, ప్రభుత్వ గుర్తింపు కార్డ్ లు ఇవ్వాలని , ప్రభుత్వం ప్రవేటు ఉపాధ్యాయుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అనారోగ్యంతో మరణించిన వారికి 20 లక్షల ఎక్సగ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సహకరించిన ప్రతి ఉపాధ్యాయునికి సంఘం తరఫున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎల్ఎఫ్ జిల్లా కోశాధికారి జె.ఏస్.బాబు తెలంగాణ ఉపాధ్యా సంఘం అధ్యక్షుడు గార్లపాటి నిరంజన్ రెడ్డి , దుర్వాస్, నజీర్ రాపోలు వెంకటేశ్వర్లు ,అసిఫ్ , జహంగీర్, తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఇందిరమ్మ ఇంటి కోసం

## నిరుపేద కుటుంబం ఎదురుచూపులు...

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్

జమ్మికుంట మండలంలోని జగ్గయ్య పల్లె గ్రామపంచాయతీ పరిధిలో గల రంగమ్మపల్లి లో సాదువా పద్మ - సాదువ స్వామి లకు వీరికి ఒక కుమారుడు వీరు గత కొన్ని సంవత్సరాలుగా కూలినాలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ వీరికి ఇల్లు కేటాయించబడలేదు. ఈ సందర్భంగా సాదువా పద్మ దంపతులు మీడియాతో తమ గోడును వెలబుచ్చుకున్నారు. ప్రభుత్వాలు మారిన పూరిగుడిసెలో ఉంటున్న మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేడని, నిరుపేదలైన మాకు సొంతింటి కల కలగానే మిగిలిపోతుందని, రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు తమవని, పూరి గుడిసెలో ప్లాస్టిక్ కవర్ కప్పుకొని జీవిస్తున్నామని, చీకటి పడితే విష సర్పాలతో చాలా ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు ఇల్లు మంజూరు చేయాలని కోరారు.



# చోరీ కేసులో మహిళా అరెస్ట్, బంగారు ఆభరణాలు రికవరీ..

తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్.

మండలం లో బంగారు ఆభరణాలు చోరీకి పాల్పడిన ఘటన లో. ఓ.మహిళా నిందితురాలిని పోలీస్ లు అరెస్టు చేసి రిమాండ్ కి పంపిన సంఘటన. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో చోటు చేసుకుంది. ఈ సందర్భం గా ఎస్ఐ కూచిపూడి జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల కేంద్రం, గ్రామానికి చెందిన. పగిళ్ల రామకృష్ణ అనే వ్యక్తి ఇంట్లో .మే 23న సుమారుగా లక్ష రూపాయల విలువ గల బంగారం, వెండి వస్తువులు ( బంగారపు నెక్లెస్ -1, ఉంగరాలు -2, చెవిదిద్దులు -2, మాటీలు -2, ఒక జత వెండి పట్టీలు, వెండి మొలత్రాడు -1). అపహరణ జరిగిన సంఘటన లో. స్థానిక పోలీస్ స్టేషన్ లో బాధితుడు ఫిర్యాదు.చేశాడు ఈ మేరకు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న అధికారులకు. డోర్నకల్ మండలానికి చెందిన.బాధితుడి బంధువు. పైన అనుమానం ఉండడంతో .అందుకు సంబంధించి,అధికారులు మహిళను పట్టుకొని విచారించగా, తనే చోరీ చేసినట్లు ఒప్పుకోవడంతో, చోరీ చేసిన బంగారం, వెండి వస్తువులు. రికవరీ చేయడం జరిగింది. అనంతరం మహిళని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం ఖమ్మం కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ ప్రకటన ద్వారా వెల్లడించారు, ఈ కార్యక్రమంలో.అదనపు ఎస్ఐ రామలింగ రెడ్డి, సిబ్బంది వెంటారెడ్డి, రమాదేవి, స్వజన్య,వీరాస్వామి వెంకటేష్,నాగేశ్వరావు పాల్గొన్నారు,



# అసభ్యకర వీడియోల షేర్ చేసిన కేసులో కన్నూరు సందీప్ అరెస్ట్ ఎస్పై అశోక్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లా నస్పూర్, ఆగస్టు 06 చిన్నారుల అసభ్యకరమైన వీడియోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన కేసులో నస్పూర్ మండలానికి చెందిన కన్నూరు సందీప్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని [illegible] సంస్థ గుర్తించి, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ విభాగానికి సమాచారం అందించింది.అనంతరం, సైబర్ సెక్యూరిటీ వింగ్ అందించిన సమాచారాన్ని స్పందించిన నస్పూర్ పోలీసులు సైబర్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మంచిర్యాల రూరల్ ఇన్స్పెక్టర్ అశోక్ నేతృత్వంలో జరిపిన విచారణలో సరైన ఆధారాలు సేకరించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఏ. అశోక్ మాట్లాడుతూ ఇంటర్నెట్‌లో చిన్నారుల అసభ్యకరమైన విషయాలపై వెతకడం, వాటిని షేర్ చేయడం, ఫార్వర్డ్ చేయడం, ప్రచారం చేయడం లాంటివి అత్యంత తీవ్ర నేరాలు. ఇటువంటి చర్యలు చేసిన ప్రతి ఒక్కరిపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ కఠినంగా స్పందించి, చట్టరీత్యా చర్యలు తీసుకుంటుంది" అని హెచ్చరించారు.



# తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఆచార్య జయశంకర్ గారి చిత్రపటానికి పూల మాలలు వేసి కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని స్టేట్ ఫంక్షన్ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేశారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని , ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జయశంకర్ జయంతి

ప్రజాగొంతుక (పాపన్నపేట, ఆగస్టు 06) తెలంగాణ సిద్ధాంత కర్త కొత్తపల్లి జయశంకర్ జయంతిని బుధవారం ఆట్టహాసంగా నిర్వహించారు. మండల కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి ఎంపీడీఓ విష్ణువర్ధన్,సిబ్బందితో కలిసి పుష్పాంజలి ఘటించారు. స్వరాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు సిబ్బంది కృష్ణ,వెంకటేశం,మహేందర్ ఉన్నారు.



# అశోక్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన -రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

నర్సంపేట పట్టణానికి చెందిన బూర అశోక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసి అశోక్ పార్థివ దేహాన్ని సందర్శించి,పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా॥ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వారి వెంట ....బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ ,పొనుగోటి రవీంద్ర చారి, పాదిళ్ల రామచందర్, ఠాకూర్ శివాజన్ సింగ్, ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, చేను నరేష్, ముత్యాల శ్రీనివాస్,యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొంకీసా విగ్నేష్ గౌడ్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు తప్పెట్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు..



# ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ.

మర్రిగూడ మండలంలోని రైస్ మిల్లుల తనిఖీ చేసిన ఎన్ఫోర్స్మెంట్ డిటి రఘునందన్.
మర్రిగూడ లో రైస్ మిల్లులను ఎన్ఫోర్స్మెంట్ డిటి రఘునందన్, బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి బియ్యాన్ని పరిశీలించారు. డిటి రఘునందన్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు ప్రజా పంపిణీ బియ్యాన్ని లబ్ధిదారుల దగ్గర కొని రీసైక్లింగ్ చేసి అక్రమ రవాణా చేస్తున్న వారిపై పిడి యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడానికి వెనుక డబోమని తెలిపారు.

# ఢిల్లీ కాంగ్రెస్ ధర్నాలో పాల్గొన్న నర్సంపేట కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ఓ బి సి 42% రిజర్వేషన్ కల్పించాలని ధర్నా చౌక్ దగ్గర ఒర్సు తిరుపతయ్య వరంగల్ జిల్లా ఓబీసీ చైర్మన్ మాట్లాడుతూ బీసీలకు తెలంగాణలో రిజర్వేషన్ కల్పించిన విధంగా భారత దేశంలో ఐదే రిజర్వేషన్ కల్పించాలని దేశ ప్రధానికి నరేంద్ర మోడీ గారిని అమలుపరిచే విధంగా ఒత్తిడి తీసుకురావాలని ఈరోజు ధర్నా చేయడం జరిగినది మోడీ గారు బిసి కులానికి చెందిన వారు మరి వారే బీసీల గురించి మాట్లాడలేకపోతు నారు బీసీల ఓట్లు వేసుకొని ఈరోజు అధికారంలో వచ్చిన తర్వాత బీసీనే మర్చిపోయారు అదేవిధంగా రాహుల్ రోజుల్లో బీసీలకు అన్యాయం జరిగితే బిజెపికి ఓటమిపాలవుతుంది అని హెచ్చరిస్తూ వెంటనే బీసీల పట్ల రిజర్వేషన్ 42% అమలు చేయాలని డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్య నాయకులు ఎమ్మెల్యేలు ఎంపీలు కార్పొరేషన్ల చైర్మన్లు అలాగే ఓబిసి స్టేట్ కోఆర్డినేటర్ సోషల్ మీడియా సౌత్ ఇండియా మరియు డిసిసి ఓబీసీ వైస్ చైర్మన్ బొంత మురళి నర్సంపేట మున్సిపాలిటీ కాంటెస్టెడ్ రమేష్ కౌన్సిలర్ విజయ్ నర్సంపేట నియోజకవర్గ ఓబిసి అర్బన్ వైస్ ప్రెసిడెంట్ ఒర్సు వెంకన్న తదితరులు పాల్గొనడం జరిగినది

# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి... సమతా ప్రకాష్

## స్థానిక ఎన్నికలలో.. కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

## మహేశ్వరం నియోజకవర్గంలో మహిళ అధ్యక్షురాలు సమతా ప్రకాష్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థ ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అలాగే ఉచిత బస్సు, ఉచిత కరెంటు, 500 కే గ్యాస్, రైతు భరోసా రుణమాఫీ, పక్కా ఇందిరమ్మ ఇండ్లు, పదిలక్షల ఉచిత వైద్యం లాంటి పథకాలు ఎన్నో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న సందర్భంలో.. గత ప్రభుత్వం బస్సు చార్జీలు పెంచితే... ఈ ప్రభుత్వం ఉచిత బస్సును ఇవ్వడం జరిగింది కరెంటు చార్జీలు పెంచితే... ఉచిత కరెంటు ప్రభుత్వం చేపట్టడం జరిగింది అలాగే గ్యాస్ ధరల పెంపు చేస్తుంటే.. 500 కే గ్యాస్ ఇవ్వడం మరియు కేవలం రైతుబంధు అంటూ వాళ్ళు అంటే రైతు భరోసా మరియు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం వరి వేస్తే వరి అంటూ వాళ్ళు మాట్లాడితే ఎవరికీ 500 బోనస్ ఇవ్వడం జరుగుతుంది డబల్ బెడ్ రూమ్లు వాళ్ళు ఇవ్వక పోయినప్పటికీ పక్కా ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించింది. ఆటకెక్కిన ఆరోగ్యశ్రీ... కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ అంటూ 10 లక్షల వరకు ఉచిత వైద్యాన్ని ప్రభుత్వం అందజేయడం లాంటి పథకాలు ప్రజల దృష్టికి తీసుకెళ్లి స్థానిక సంస్థలలో గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ తెలియజేశారు



# ఢిల్లీ కాంగ్రెస్ ధర్నాలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నాయకులు

కుత్బుల్లాపూర్ ఆగష్టు 06 ( ప్రజా గొంతుక )

కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు బీసీ బిల్లుకు మద్దతుగా బుధవారం ఢిల్లీ లో జంతర్ మంతర్ వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని బీసీ బిల్లుకు మద్దతునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐఎన్టీయూసీ అధ్యక్షులు గుంజా శ్రీనివాస్, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ హరికిరణ్ పటేల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోగికర్ కరణ్,ఉపాధ్యక్షులు నగేష్ రెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# శ్రీ సంతోషిమాత జన్మదిన వేడుకలకు సర్వం సిద్ధం



ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు06) సూర్యాపేట:శ్రీ విఘ్నేశ్వరుని మానస పుత్రిక శ్రీ సంతోషిమాత జన్మదిన వేడుకలకు సర్వం సిద్ధం చేశారు.3 రోజుల పాటు అత్యంత వైభవో పేతంగా జన్మదిన వేడుకలు జరుపనున్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ సంతోషి మాత ఆలయం 1995 జులై నెలలో ప్రతిష్టించుకొని ఆనాటి నుండి నేటి వరకు సూర్యాపేట జిల్లా నుండే కాకుండా పరిసర జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్ నుండి సైతం భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించేందుకు వస్తుంటారు.నేటి నుండి 3 రోజుల పాటు వేడుకలునేటి నుండి ఈ నెల 9 శనివారం వరకు త్రయాహిక దీక్షగా శ్రీ సంతోషిమాత జన్మదినం(రాఖీ పౌర్ణమి) వేడుకలు ఘనంగా నిర్వహించుటకు దేవాలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. కార్యక్రమ వివరములునేడు గురువారం ఉదయం 11 గంటలకు కలశ స్థాపనతో పూజలు ప్రారంభమై ఉదయం సాయంత్ర రుద్ర హెూమం,లలితా హెూమం, ఈనెల 8 శ్రావణ శుక్రవారం సందర్భంగా ఉదయం ఎనిమిది గంటలకు ఉదయం 10 గంటలకు రెండు బ్యాచ్ లుగా భక్తుల సౌకర్యార్థం వరలక్ష్మీ వ్రతం నిర్వహించనున్నారు. శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక అభిషేకంతో పాటు అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రానికి ప్రత్యేక పూజలు, ఉద్యాపన వ్రతం, సామూహిక వడిబియ్యం, సాయంత్రం వైభవలక్ష్మి వ్రతం, పవళింపు సేవా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నెల 9 శనివారం అమ్మవారి జన్మదినం(రాఖీ పౌర్ణమి)ఈనెల 9 శనివారం రాఖీ పౌర్ణమి అమ్మవారి జన్మదిన సందర్భంగా తెల్లవారుజాము 6 గంటల నుండి 8 గంటల వరకు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు భక్తుల సమక్షంలో అమ్మవారికి రాఖీ కట్టి,రాఖీ ఉత్సవం నిర్వహించి భక్తులు ఒకరినొకరు రాఖీలు కట్టుకొనున్నారు. పుట్టినరోజు పురస్కరించుకొని ఉద్యాపన వ్రతం, సామూహిక వడిబియ్య కార్యక్రమం, మహా పూర్ణాహుతి నిర్వహించనున్నారు. రాత్రివేళ అమ్మవారికి నామకరణ మహెూత్సవం, పవళింపు సేవ కార్యక్రమం నిర్వహించి జన్మదిన వేడుకలు పరిసమాప్తి చేయనున్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తరించండిమూడు రోజులపాటు జరిగే ఈ జన్మదిన వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తరించాలని సంతోషిమాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశ గుప్తా బ్రాహ్మ0డ్ల పల్లి మురళీధర్ తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే పూజా కార్యక్రమంలు దేవాలయం ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ, సహాయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ, అశోక్ మిశ్రా ల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించనున్నారు. పూజల వివరముల కొరకు దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం సెల్: 6305560356 ను సంప్రదించవచ్చు..






## చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య జయశంకర్ ఆయనజీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం...

### ఇంచార్జ్ అడ్మిన్ మల్లారెడ్డి ఏసీపీ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని ఇంచార్జ్ అడ్మిన్ మల్లారెడ్డి ఏసీపీ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బుధవారం రామగుండము పోలీసు కమీషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధికారులు, పోలీస్ సిబ్బంది ప్రొ.జయశంకర్ సార్ చిత్రపటం వద్ద పూలను వుంచి తమ నివాళులను అర్పించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ అడ్మిన్ మల్లారెడ్డి ఏసీపీ మాట్లాడుతూ,, సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు 1969 తెలంగాణ ఉద్యమం, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, నాన్ ముల్కీ ఉద్యమం, మలిదశ తెలంగాణా ఉద్యమం లో పాల్గొని దేశ వ్యాప్తంగా వేదికల ద్వారా తన ప్రసంగాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి తెలియజేశారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్ , ఇన్స్పెక్టర్ లు చంద్ర శేఖర్ గౌడ్, భీమేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, దామోదర్, మల్లేషం,వామన్ మూర్తి సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సందీప్, సంధ్య, సీసీ హరీష్ సిపిఓ సిబ్బంది , వింగ్స్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వరలక్ష్మీ వ్రతం కుంకుమార్చన మహిళా భక్తులకు ఆహ్వానం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయములోశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళా భక్తులచే సామూహిక వరలక్ష్మి వ్రతం మరియు కుంకుమార్చన తేదీ 8-8-2025 శుక్రవారం ఉదయం10:30లకు వేద పండితులు శ్రీ పెద్ది సుధాకర్ శర్మ చే పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున భక్తులందరూ ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు తీసుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిల్ల మురళీ తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమానికి పూజా సామాగ్రి గుర్రం విమల వెంకటేశం దంపతుల సౌజన్యంతో మరియు వాటర్ బాటిల్స్ దాత ట్రినిటీ హైస్కూల్ యాజమాన్యం వారి సహకారంతోనని తెలియజేశారు. భక్తులు కలశం చెంబు కొబ్బరికాయ జాకెట్ ముక్క తెచ్చుకోవలెనని దేవాలయ కమిటీ వారు తెలియజేశారు.



## వైయస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాలిపేరు కాలువ పూడికతీతలు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: వైయస్ ట్రస్ట్, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం 19వ నెంబర్ తాలిపేరు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పూడికతీత పనులు నిర్వహించారు. వైయస్ ట్రస్ట్ నిర్వాహకులు, రైతు సంఘం నాయకులు యలమంచి శీనుబాబు పూడికతీత పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాలిపేరు కాలువ మొత్తం తూటికాడలు గుర్రపుడెక్కలు పిచ్చి మొక్కలతో నిండిపోయింది అని, దీనివల్ల పొలాలకు సాగునీరు అందక రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతుందని తెలిపారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని రైతులందరిని కలిపి వైయస్ ట్రస్ట్, రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు శ్రీను, తాళ్లూరు రమేష్, ప్రేమ్ కుమార్, బైరెడ్డి సతీష్, మధుకూరు వేణు,అపక నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## జయశంకర్ సార్ జ్ఞాపకాలు...



ప్రజాగొంతుక న్యూస్
గుర్రంపోడు..

తెలుగు భాషను ఆసరాగా
చేసుకుని
తెలంగాణపై అనునిత్యం విషం
కక్కిన
తెగుళ్లకు తెగువనైన
మార్పులకు బీజం వేసిన
తెరచాటు తీరుతెన్నులు
తెలవని
తీయనైన భావాలు పంచిన
తేజ%శీ

%జీవితాంతం జాతికై
తెలంగాణ యావత్తుకై
జరిపించిన నినాదం
మార్మోగినవాదమై
కరపత్రాలతో కల్పితపు జీవోల కథలను
కళ్ళ ముందు ఉంచి ఊహకందని చూపును నేర్పిన
నిలువెత్తు దేహాన్ని జీవితాన్ని నాలుగు కోట్ల ప్రజలకై

తొలిదశ ఉద్యమ స్ఫూర్తిని తవ్విన తీరు
మలిదశ ఉద్యమ ఫలితాలకు అడుగులు వేసిన తీరు
ప్రజలను మమేకం చేసిన పాట్లు
ప్రజా ప్రతినిధులను ఒప్పించిన ఓర్పు
అడుగడుగునా అవకాశాన్ని సద్వినియోగం సరిచేసిన

పోరాటాల ఫలితంగా జాతీ యావత్తును
స్వరాష్ట్ర సాధనకై సమరం మోగించిన
భిన్న ధ్రువాల భావాలను ప్రపంచానికి చాటిన తీరు
తెలంగాణ నేలకు జయంతుల దినోత్సవం
వెలుగులు పంచిన వర్ణన లేని ఎత్తయిన భావాలు కల
విలువైన శకాన్ని కనుల విందుగా వీక్షించే
జయకేతనం ఎగరవేసిన జాతి గర్వించదగ్గ
జాతి పితగా స్మరించుకుంటున్న జనాలకు
జయశంకర్ సార్ జననం జాడలు నిత్య యవ్వనమైనవే
స్మరించదగ్గవే స్పృశించదగినవే!!
ఇట్లు,
రేఖల ప్రభాకర్
డి ఈ ఈ



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంసుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని బొంతకుంటపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జూపల్లి తిరుమల్ రావు సహకారంతో బుధవారం స్థానిక గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు సీమంతంలో భాగంగా చీర, గాజులు, పసుపు, కుంకుమలతో పాటు పండ్లను అందజేశారు. అనంతరం తల్లిపాల విశిష్టతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. తల్లి సౌభాగ్యాన్ని, పుట్టబోయే బిడ్డ దీర్ఘాయుష్షును కోరుతూ, కడుపులోని బిడ్డ ఆరోగ్యకరంగా ఎదగడానికి బాలింతలకు సీమంతం నిర్వహించామని తెలిపారు. అలాగే అమృతతుల్యమైన తల్లిపాలలో బిడ్డ ఎదుగుదలకు కావలసిన పోషకపదార్థాలు పుష్కలంగా ఉంటాయని, పుట్టిన గంటలోపు శిశువుకు తల్లి పాలు పట్టించడం వలన దీర్ఘకాల వ్యాధి నిరోధక శక్తిగా ఏర్పడి, మంచి టీకాలుగా పనిచేస్తుందని, అలాగే తల్లికి రొమ్ము క్యాన్సర్, మధుమేహం, అధిక రక్తపోటును నివారించి శరీర బరువును సమతుల్యంగా ఉంచుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, 320జి జి.ఈ.టి. కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, పూసాల సాంబమూర్తి, తమ్మనవేణి సతీష్, ధీకొండ భూమేష్, కోడూరి వెంకటేశం, కన్న రమేష్ గౌడ్, అంగన్వాడి సూపర్ వైజర్ స్వరూప రాణి, టీచర్ జూపల్లి శోభ, ఏఎన్ఎం భూలక్ష్మి, ఆశా కార్యకర్త కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వరి, కారోబార్ రమేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ లతోపాటు బాలింతలు పాల్గొన్నారు.



## పేదింటి బిడ్డకు.. పుస్తె మెట్టెలు బహుకరణ

### మహేశ్వరం పిఎస్సిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... కూరాకుల యాదమ్మ.. మనమరాలి పెళ్లి సందర్భంగా.. పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్. యాదమ్మ పెద్ద కుమారుడు కూరాకుల కృష్ణ కూతురు పెళ్లి తెలుసుకున్న వెంటనే నేనున్నాను అంటూ ముందుకొచ్చి పూస్తే మెట్టెలు అందజేయడం జరిగింది గ్రామంలో.. ఏ ఆడబిడ్డకు అవసరం వచ్చినా నేనున్నాను అంటూ.. ప్రతి ఒక్కరికి ఏదో విధంగా ఆదుకుంటాను అని పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ తెలియజేయడం జరిగింది



## ఘనంగాజయశంకర్ 92వజయంతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిషోర్ రామచంద్రాపురం ఆగస్ట్ 6,

తెలంగాణ జాతిపిత, తెలంగాణ తొలి మరియు మలిదిశ ఉద్యమ వారిధి, శ్రీ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ జయంతి సందర్భంగా చందానగర్ హుడా కాలనీలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల నివాళులు అర్పించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చందనగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ రెడ్డి పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి చారి ,విశ్వకర్మ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అడ్లూరు రవీంద్ర చారి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కుషాచారి, కార్యదర్శి మహేష్ చారి, కార్యదర్శులు రమాదేవి, ఆశాకుమారి, విశ్వబ్రాహ్మణ భవన్ కమిటీ సభ్యులు సత్యం చారి, బాలా చారి , శ్రీనివాస్ చారి రాజేందర్ చారి తదితరులు పాల్గొనడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 07 ఆగస్ట్ 2025

# ఏసీబీకి చిక్కిన జగిత్యాల ఆర్టీవో.

గొల్లపెల్లి ప్రజా గొంతుక (గాజుల ప్రభాకర్) ఆగస్ట్ 6



జగిత్యాల జిల్లా తాటిపల్లి ఆర్.టి.ఏ కార్యాలయంలో రవాణా శాఖాధికారి బానోతు భద్రూనాయక్ రూ.22 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. డీఎస్పీ విజయ్ కుమార్ నేతృత్వంలో అధికారులు బాధితుని నుండి లంచం తీసుకుంటుండగా ట్రాప్ చేశారు.కోరుట్లకు చెందిన శశిధర్ అనే వ్యక్తికి జేసీబీ ఉండగా మోటార్ వెహికిల్ యాక్టు రూల్స్ ప్రకారం దానిని డీటీఓ సీజ్ చేశారు.జేసీబీతో పాటు ఫోన్ కూడా స్వాధీనం చేసుకోవడంతో మొబైల్ తిరిగి ఇవ్వాలని శశిధర్ ప్రాధేయపడ్డాడు.రూ.35 వేలు లంచంగా ఇస్తేనే మొబైల్ ఫోన్ తిరిగి ఇస్తానని చెప్పడంతో డీటీఓ భద్రూనాయక్ డ్రైవర్ అరవింద్ ద్వారా బేరం మాట్లాడించాడు.చివరకు రూ. 22 వేలకు డీల్ కుదర్చుకోవడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో బుధవారం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.డ్రైవర్ ద్వారా లంచం తీసుకుంటుండగా భద్రూనాయక్ ను పట్టుకున్నామని,వీరిని కరీంనగర్ కోర్టులో హాజరు పరుస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు.పదవీ విరమణకు ఈ నెల 31తో సిద్ధంగా ఉన్న భద్రూనాయక్, చివరి రోజుల్లో ఇలా అవినీతికి పాల్పడటమే కాక,ఏసీబీకి అడ్డంగా దొరికిపోవడం,రవాణా శాఖపై మళ్లీ అవినీతి మచ్చను మోపినట్టయ్యింది.ఈ ఘటనపై అధికారులు మరింత లోతుగా విచారణ జరిపే అవకాశం ఉందని సమాచారం.ఒకవేళ ఏ ప్రభుత్వ సేవకుడు అయినా లంచం అడిగినట్లయితే ప్రజలు దయచేసి తెలంగాణ అవినీతినిరోధకశాఖ వారి"టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేయండి. హామీ ఇచ్చారు.



# తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు.

ప్రజా గొంతుక చేర్యాల: తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు అని రాంపూర్ అంగన్వాడి ఉపాధ్యాయురాలు బండ సుజాతపేర్కొన్నారు.మండలంలోని రాంపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయురాలు బండ సుజాత మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని,పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లి ముర్రుపాలు తాగించాలని సూచించారు. అలా పడితేనే బిడ్డ సంపూర్ణ అరోగ్యంతో పాటు తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందని,ఈ పాలు శిశువుకు దివ్యౌషధంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. శిశువుకు 6 నెలలు నిండిన తర్వాత అదనపు ఆహారం అందిస్తూ రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు పట్టించాలన్నారు.ఈ పాలతో పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, బిడ్డ పుట్టిన తర్వాత ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించాలని తెలిపారు. ఆరునెలల తర్వాత అనుబంధ ఆహారంతోపాటు తల్లిపాలు కూడా అందించాలని చెప్పారు.ఇలా బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఉండదని అన్నారు.ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు వేణు, ఉపాధ్యాయురాలు నందిని, గర్భిణీ బాలింతలు,విద్యార్థుల తల్లిదండ్రులు, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత.



ప్రజా గొంతుక చేర్యాల: పట్టణానికి చెందిన పలువురికి మరియు మండలంలోని వివిధ గ్రామాల చెందిన నిరుపేదకుటుంబాలకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నుండి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర రోడ్ల భవనాల సినిమాటోగ్రఫి శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు గౌరవ పొన్నం ప్రభాకర్ గౌడ్ మరియు భువనగిరి పార్లమెంటు సభ్యుడు గౌరవ చామల కిరణ్ కుమార్ రెడ్డి వారి సహకారంతో మొత్తం నాలుగు లక్షల 82 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పలువురికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ కౌన్సిలర్ చెవిటి లింగం, మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి ఖాజా,ఒగ్గు మల్లెశం,బుట్టి యాదగిరి, వెలగల దుర్గయ్య. తాటిపాముల పర్ష రాములు,తుమ్మలపల్లి శ్రీనివాస్, వెలగల రాజు, పచ్చిమండ్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

పెద్దపల్లి పట్టణ శివారులోని రంగంపల్లి టీవీఎస్ షోరూం సమీపంలో రాజీవ్ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సుమారు 35-40 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. కరీంనగర్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు నలుపు రంగు ఫుల్ డ్రాయర్ ధరించి ఉన్నాడని, అతని కుడి ఛాతి మీద త్రిశూలం,డమరుకం పచ్చబొట్లు,ఎడమ భుజంపై త్రిశూలం,కుడి చేతిపై గిటార్,కత్తి,పూలతో కూడిన పచ్చబొట్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు.మృతదేహాన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచామని,మృతుడికి సంబంధించిన సమాచారం తెలిసిన వారు 8712656506-8712656505 ఈ చరవాణి నెంబర్లకు సమాచారం అందించాలని లేదా పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని కోరారు.




# ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి వేడుకలు

ప్రజాగొంతుక,చౌడాపూర్:చౌడాపూర్ మండలం,మరికల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం రోజున తెలంగాణ పితామహుడు,రూపకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సర్వమంగళ మాట్లాడుతూ.... తెలంగాణ ప్రాంతంలోని నీళ్లు నిధులు నియామకాలు మన ప్రాంతం వారికే దక్కాలని ఆంధ్ర పాలకులను సాగనంపాలని విద్యార్థులను ఏకం చేసి తెలంగాణ రాష్ట్రం సాధిస్తే మన ఉద్యోగాలు మనకు,మన నీళ్లు మనకు, మన నిధులు మనకే దక్కుతాయని మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని రైతులను విద్యార్థులను ప్రజలను రాజకీయ నాయకులను ఉత్తేజపరిచి అన్ని ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తెచ్చారు.తెలంగాణ ఉద్యమానికి ప్రతి ఒక్కరు దోహదపడేలా అన్ని వర్గాలకు సూచనలు సలహాలు ఇచ్చి ప్రోత్సహించి తెలంగాణ సాధన కోసం ధర్నాలు నిర్వహించి ఆంధ్ర పాలకులను ఎదిరించి నిలబడి,ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ సాధించుటకు తోడ్పడిన మహానుభావుడు.తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్.వారి ఆశయాలను ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లి తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని విద్యార్థులు వారి అడుగుజాడల్లో నడవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సర్వమంగళ,ఉపాధ్యాయులు శైలజ,రామకృష్ణ,మల్లప్ప, వెంకటయ్య,రాజు,మల్లయ్య, హన్మయ్య,రాజశేఖర్,శివప్రసాద్, పాండురంగ చారి,శశిధర్, రత్నమాల రేఖ,శ్రీలక్ష్మీ,రమాదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జన సంచార ప్రాంతంలో ఏ.బి స్విచ్..!

ప్రజాగొంతుకపాపన్నపేట ఆగస్ట్6)పాపన్నపేట మండల పరిధిలోని కుర్తివాడ మెయిన్ రోడ్డు నుండి కొత్తపల్లి వరకు సుమారు నాలుగు కిలోమీటర్లు 33 కె.వి విద్యుత్ లైన్ పొడిగింపు జరుగుతుండగా



కుర్తివాడ బస్ స్టాప్ వద్ద ఏబి స్విచ్ ఏర్పాటు చేయడం వలన తమకు అపాయం కలిగే అవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం పాఠశాలలకు, కళాశాలలకు, వివిధ పనుల నిమిత్తం గ్రామస్థులు బస్ కోసం వేచి ఉండే ఈ జన సంచారం గల ప్రాంతంలో ఏబీ స్విచ్ ఏర్పాటును నిలిపివేసి, మరోచోట ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్థులు విద్యుత్ అధికారులను కోరుతున్నారు. చెట్ల మధ్యలో విద్యుత్ లైన్ ఉండడం వలన మెరుపులు రావడమే కాకుండా వానాకాలంలో కిందివరకు విద్యుత్ సరఫరా అయ్యే అవకాశం ఉన్నందున ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతున్నారు. లేదంటే ఏ నష్టం జరిగినా సదరు విద్యుత్ అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరిస్తున్నారు.ఐతే గ్రామస్తులు విద్యుత్ అధికారికి ఫోన్లో అభ్యర్థించగా గత మూడు నెలలుగా ఏం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారని సదరు వ్యక్తి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయం పట్ల విద్యుత్ ఏఈ ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.




# 12న జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి.

## జేఏసీ నాయకుడు కత్తుల భాస్కర్ రెడ్డి.

ప్రజా గొంతుక చేర్యాల : మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట, కడవేరుగు గ్రామాలలో నీ ప్రభుత్వ పాఠశాలలను ఈనెల 12న జరిగే చేర్యాల బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ జేఏసీ నాయకుడు కత్తుల భాస్కర్ రెడ్డి కరపత్రాన్ని అందించాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్ కొరకు జేఏసీ చైర్మన్ రామగళ్ళ పరమేశ్వర్ పిలుపుమేరకు 12న నాలుగు మండలాలను బంద్ కు అన్ని పాఠశాలలో ఈనెల 12 న బంద్ చేయాలని ఉపాధ్యాయులకు కరపత్రాన్ని అందజేస్తూ జయప్రదం చేయాలని కోరాడు.అలాగే అన్ని పాఠశాలలోని ప్రతి విద్యార్థికి చేర్యాల రెవెన్యూ డివిజన్ ఆవశ్యకతను వివరించాడు.ఈ కార్యక్రమంలో పోనుగంటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# త్యాగాల చరిత్ర కలిగిన గొప్ప పార్టీ సీపీఐ.

## సిపిఐ రాష్ట్ర 4వ మాసభల పోస్టర్ ఆవిష్కరణ.

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్

ప్రజా గొంతుక చేర్యాల : త్యాగాలు, పోరాటాల చరిత్ర కలిగిన గొప్ప పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్య%ఎబ% అందే అశోక్ అన్నారు. సిపిఐ చేర్యాల మండల సమితి ఆధ్వర్యంలో ఈనెల 19 నుండి 22వ తేదీ వరకు జరుగబోయే సీపీఐ 4వ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ కార్యాలయంలో గోడ పోస్టర్లను ఆవిష్కరణ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆవిర్భవించిన కష్టజీవులకు ఏ సమస్య వచ్చినా నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా ఆవిర్భవించిన సిపిఐ పార్టీ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రజా ఉద్యమాల పార్టీ అని, ఇది దేశంలోని పేదలకు, శ్రామిక వర్గాలకు అండదండగా నిలిచిన రాజకీయ శక్తి అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జరుగుతున్న 4వ మహసభలు ప్రజా సమస్యలపై చర్చించే ఒక ముఖ్యమైన వేదిక అవుతాయని తెలిపారు. సీపీఐ నాయకులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యుడు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, పొన్నబోయిన మమత, నంగి కనకయ్య, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, సుంకోజు రజిత, బూరుగు సత్తయ్య గౌడ్, సత్తాల మహేష్, దాసరి హరిబాబు, మ్యాక యాదయ్య, నర్సిరెడ్డి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి.

ప్రజా గొంతుక కొమురవెల్లి : నకిలీ ఎరువు బస్తాలు వాడి వరి పంటలు నష్టపోయిన రైతులకు కంపెనీ యాజమాన్యం నష్ట పరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని గౌరయపల్లిలో భూమి అగ్రో కంపెనీ భూ లాబ్ అనే నకిలీ ఎరువు బస్తాలు వాడిన వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ లోపంతోనే నకిలీ కంపెనీల ఎరువు బస్తాల దందా గ్రామాల్లో కొనసాగుతుందని తెలిపారు. అధిక లాభాల కోసం ఫర్టిలైజర్ షాపుల యజమానులు ఈ ఎరువులను రైతులకు అంటగడుతున్నారని చెప్పారు. ఈ ఎరువులు వాడిన వరి పంటలుఎదగక రైతులు ఆవేదన చెందుతున్న వ్యవసాయ అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. జిల్లా ఉన్నతాధికారులు ,రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ నకిలీ ఎరువుల బెడద నుంచి రైతులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు స్పందించకుంటే ఈ నకిలీ కంపెనీ ఎరువులు వాడిన రైతులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ముందు దీక్షకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్, మండల నాయకులు కర్రోల్ల ఎల్లయ్య, నూకల శ్రీనివాస్, తాడూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.